## సీపీఐ శత వార్షికోత్సవ వేడుకలను జయప్రదం చేయండి..

విశాలాంధ్ర- కడప రూరల్ : భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) ఆవిర్భవించి 99 ఏళ్లు పూర్తి చేసుకొని నేటికి వందేళ్ళు సందర్భంగా డిసెంబర్ 26 నుండి జరిగే శత వార్షికోత్సవ వేడుకల్లో ప్రజలందరూ భాగ స్వామ్యం కావాలని సిపిఐ నగర కార్యదర్శి యన్ వెంకట శివ పేర్కొన్నారు. 1925 , డిసెంబర్ 26 ఉత్తరప్రదేశ్ లోని కాన్పూర్ లో ఆవిరిపించిన సిపిఐ బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా భారతదేశంలో లిసంపూర్ణ స్వాతంత్ర్యంలి కావాలని పిలుపునిచ్చినటువంటి ఏకైక పార్టీ సిపిఐ నేనన్నా రు. దేశంలో వందేళ్ళ చరిత్ర కలిగిన పార్టీలు కాంగ్రెస్, సిపిఐ మాత్రమేనన్నారు. దేశ స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొన్న అనేక మంది త్యాగాలు చేశారని, జైలుకెళ్లారని, ప్రాణాలు సైతం తృణపాయంగా అర్పించా రన్నారు. ఆ పోరాటంలో పాల్గొన్న వారందరూ స్వాతం త్ర్య సమరయోధులుగా గుర్తింపబడ్డారన్నారు. సిపిఐ పేదల భూముల కోసం,భుక్తి , విముక్తి కోసం పోరాటాలు చేసిందన్నారు. స్వాతంత్ర్యానంతరం కూడా సిపిఐ కష్టజీవుల సమస్యల పరిష్కారం కోసం నిరంతర ఉద్యమాలు చేసిందన్నారు. కమ్యూనిస్టు పార్టీ చరిత్ర, త్యాగాలను నేటి తరం తెలుసుకోవాలన్నారు. 26న వాడ వాడలా సిపిఐ జెండాలు ఆవిష్కరిస్తున్నట్లు,28న కడప నగరంలో సిపిఐ శత వార్షికోత్సవ ర్యాలీ, బహిరంగ సభ నిర్వహిస్తున్నామని, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె. రామకృష్ణ, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జి ఈశ్వరయ్య, తదితరులు హాజరవుతున్నారన్నారు.

# విశాలాంధ్ర

వైఎస్ఆర్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా

గురువారం 26, డిసెంబరు 2024 | 8 పేజీలు


### అమిత్‌షా రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ..

# 30న దేశవ్యాప్త నిరసనలు

### జమిలి ఎన్నికల ప్రతిపాదన సమాఖ్య వ్యవస్థపై వేటు-వామపక్షాల సంయుక్త ప్రకటన

విశాలాంధ్ర- కడప రూరల్: భారత రాజ్యాంగ రూపకర్త డాక్టర్ బిఆర్ అంబేద్కర్ పై రాజ్యసభలో అవమానకరమైన, అప్రతిష్ఠాకరమైన వ్యాఖ్యలు చేసిన కేంద్ర హోం మంత్రి అమిత్ షా రాజీనామా కోరుతూ ఈ నెల 30న దేశవ్యాపిత ఆందోళన జయప్రదం చేయాలని బుధవారం స్థానిక సిపిఐ కార్యాలయంలో జరిగిన సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర సిపిఎం జిల్లా కార్యదర్శి జి చంద్రశేఖర్ సిపిఐ ఎంఎల్ రమణయ్య పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అమిత్ షా వ్యాఖ్యలపై దేశ వ్యాపితంగా ఆగ్రహావేశాలు పెల్లుబికినా, నిరసనలు వెల్లువెత్తినా అమిత్ షా గానీ ప్రధాని నరేంద్ర మోడీ గానీ ఇందుకు బాధ్యత వహించడానికి కానీ, దిద్దుబాటు చర్యలు చేపట్టేందుకు కానీ సిద్ధపడకపోవడం దారుణమని వ్యాఖ్యానించారు. ఈ పరిస్థితుల్లో నిరసనలను కొనసాగించాలని లెఫ్ట్ పార్టీలు భావించాయి. డిసెంబరు 30న జాతీయ నిరసన దినాన్ని పాటించాలని వామపక్షాలు సంయుక్తంగా ప్రకటించారు.ఎన్నికల వాగ్దానాలను నెరవేర్చడంలో ఘోరంగా విఫలమైన మోడీ సర్కార్ ప్రభుత్వ రంగ సంస్థలను పూర్తిగా ప్రైవేటు కంపెనీల చేతుల్లో పెట్టి, సంపదను అంబానీ ఆదాని లకు దోచిపెడుతూ ప్రజలు ప్రజా సమస్యలను పూర్తిగా పక్కకు నెట్టి కులం పేరుతో మతం పేరుతో ప్రాంతం పేరుతో భావం పేరుతో భాష పేరుతో దేవుని పేరుతో దేశభక్తి పేరుతో తినే తిండి పైన కట్టుకునే బట్టపై ఆంక్షలు విధిస్తూ ప్రజల మధ్య వైశ్యామ్యాలు రెచ్చగొట్టి ఒక ప్రణాళికాబద్ధంగా ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ మహిళలపై హింసను ప్రేరేపిస్తున్నది అన్నారు. స్వతంత్ర సంస్థలైన సిబిఐ , ఈడి, ఎన్నికల కమిషన్ రాజకీయ ప్రయోజనాలకు వాడుకుంటూ న్యాయవ్యవస్థను కూడా ప్రభావితం చేస్తూ రాష్ట్ర ప్రభుత్వాలపై పెత్తనం చలాయిస్తూ ఫెడరల్ స్ఫూర్తిగా విరుద్ధంగా నిరంకుశంగా వ్యవహరిస్తుందన్నారు. నిన్నటి వరకు రాజ్యాంగం కంటే సనాతన ధర్మమే గొప్పది అనే దుష్ప్రచారానికి సంఘ పరివార్ ను మోడీ ప్రభుత్వం ఉసిగొల్పుతోం దన్నారు. ఒకవైపు రాజ్యాంగబద్ధమైన

-2లో

## భక్తిశ్రద్ధలతో క్రిస్మస్ వేడుకలు

### సీఎస్ఐ చర్చి ప్రార్థనల్లో పాల్గొన్న వైయస్ జగన్

విశాలాంధ్ర – పులివెందుల : నాలుగు రోజుల పర్యటనలో భాగంగా పులివెందులలో రెండో రోజు రెండో రోజు బుధవారం మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పులివెందులలో పర్యటించారు. క్రిస్మస్ వేడుకల్లో పాల్గొనడానికి వైయస్ జగన్మోహన్ రెడ్డి అయన కుటుంబ సభ్యులు సిఎస్ ఐచర్చిలో పాల్గొని ప్రార్థనలు చేశారు. అలాగే క్రిస్మస్ కేకు కూడా తల్లి విజయమ్మతో పెదనాన్న ప్రకాష్ రెడ్డి తో క్రిస్మస్ కేకులు కట్ చేయించారు. ఏసుక్రీస్తు మానవాళిని అందరినీ సన్మార్గంలో నడిపించాలని, ప్రేమ, దయ, క్రీస్తు అందించిన మహోన్నత సందేశాలు. ఏసుక్రీస్తు మార్గ నిర్దేశం చేశాయన్నారు. అలాగే క్రైస్తవులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. వైఎస్ జగన్మోహన్ రెడ్డి వెంట ఆయన సతీమణి వైయస్ భారతి, తల్లి విజయమ్మ, కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి పెదనాన్న వైఎస్ ప్రకాష్ రెడ్డి, చిన్నాన్న వైఎస్ మనోహర్ రెడ్డి, మాజీ డిప్యూటీ సీఎం అంజద్ భాష, శ్రీకాంత్ రెడ్డి, తదితరులు నాయకులు కూడా పాల్గొన్నారు.

### 27న జరిగే పోరుబాటను

## జయప్రదం చేయాలి

### పోస్టర్‌లను ఆవిష్కరించిన రాచమల్లు

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: కరెంట్ చార్జీల బాదుడుపై మాజీ ముఖ్య మంత్రి జగన్‌మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు 27వ తేదిన నిర్వహించే పోరుబాట కార్యక్రమాన్ని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని జయప్రదం చేయాలని వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి రాచమల్లు ప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం స్థానిక దొరసానిపల్లెలోని తన స్వగృహంలో అందుకు సంబంధించిన పోస్టర్‌ల ను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో రాచమల్లు ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ

-3లో

## వాజ్‌పేయి విగ్రహావిష్కరణ

విశాలాంధ్ర- కడప కార్పొరేషన్: మొట్టమొదటిసారిగా కడప జిల్లా కడప నగరం ఎన్జీవో కాలనీలోని నడిబొడ్డున కార్పొరేటర్ అభ్యర్థి బీజేవైఎం జాతీయ నాయకులు బత్తల పవన్ కుమార్ ఆధ్వర్యంలో దేశ ప్రధానిగా విశేష సేవలు అందించిన బీజేపీ నేత అటల్ బిహార్ వాజ్‌పేయి 100వ

-3లో

## ఓబుల్ రెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన వైఎస్ విజయమ్మ

విశాలాంధ్ర -బ్రహ్మంగారి మఠం : మండల పరిధిలోనే టీ చౌదరివారిపల్లె గ్రామానికి చెందిన కడప సన్‌రైజ్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ అధినేత అంకిరెడ్డి పల్లె విజయభాస్కర్‌రెడ్డి తండ్రి అంకిరెడ్డి పల్లి ఓబుల్ రెడ్డి మృతి చెందడంతో ఆయన కుటుంబాన్ని మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి సతీమణి ఆంధ్రప్రదేశ్ వైయ స్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి తల్లి విజయమ్మ బ్రహ్మంగారిమఠం మండలం గ్రామానికి వచ్చి కడప సన్‌రైజ్, సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ అధినేత విజయ భాస్కర్ తండ్రి గత మూడు రోజుల క్రితం మృతి చెందడంతో ఆయన కుటుం బాన్ని వైఎస్ విజయమ్మ, పరామర్శించారు వారి కుటుంబానికి ధైర్యం తెలిపి విజయ భాస్కర్ రెడ్డి తల్లి విని ఓదార్చారు. ఈ కార్యక్రమంలో అంకిరెడ్డి పల్లె చంద్ర ఓబుల్ రెడ్డి, లెక్కల నారాయణరెడ్డి పాల్గొన్నారు.

## వృద్ధులకు దుప్పట్లు పంపిణీ

విశాలాంధ్ర -బద్వేలు: బద్వేల్ పట్టణంలోని ఆనంద నిలయం నిరాశ్రయుల ఆశ్రమం లో ఉన్నటువంటి వృద్ధులకు ముండ్లపాటి పిచ్చయ్య ముండ్లపాటి సుకన్య రాజేంద్ర కుమార్ ఆధ్వర్యంలో క్రిస్మస్ పండుగ సందర్భంగా దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ముండ్లపాటి పిచ్చయ్య మాట్లాడుతూ చలికాలం వృద్ధులు ఇబ్బంది పడకూడదని ఉద్దేశ్యంతో వారికి మంచి నాణ్యమైన దుప్పట్లు, పండ్లు ఫలహారాలు ఇవ్వడం జరిగిందనిఉడతా భక్తిగా చిన్న కానుకను వృద్ధులు స్వీకరించాలని చలికి తట్టుకునే విధంగా ఈ దుప్పట్లు ఎంతో ఉపయోగపడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ముండ్లపాటి సుకన్య, రాజేంద్ర కుమార్ పాల్గొని వృద్ధులకు దుప్పట్లు పండ్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆశ్రమ నిర్వాహకులు పిడతల వృద్ధులు పాల్గొన్నారు.

## ఘనంగా క్రిస్మస్ వేడుకలు

విశాలాంధ్ర-కలసపాడు: క్రిస్మస్ పండుగ సందర్భంగా మండల కేంద్రమైన కలసపాడు లోని సగిలేరు నది ఒడ్డున ఉన్న పరిశుద్ధ పేతురు, పరిశుద్ధ పౌలు ఎస్ పి జి చర్చ్ లో బుదవారం ఉదయం క్రిస్మస్ పర్వదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చర్చ్ డీనరీ చైర్మన్ రెవ. ఆనంద్ పాస్టర్ మాట్లాడుతూ క్రిస్మస్ అనగా క్రీస్తును ఆరాధించుట, నశించిన దానిని వెతికి రక్షించడానికి యేసు ప్రభువు లోకానికి వచ్చారని కొనియాడారు. యేసుక్రీస్తు జన్మదినం ప్రపంచానికి ఒక వెలుగని, ఆయన ప్రేమ మార్గంలో ప్రతి ఒక్కరూ నడవాలని అప్పుడే ప్రపంచ శాంతి నెలకొంటుందని అభిప్రాయ పడ్డారు. అంతకుముందు జరిగిన ప్రారంభ కార్యక్రమంలో చర్చిలో గురువులు, విశ్వాసులు సిలువ వెంబడి గుడి చుట్టూ ప్రదక్షణ చేశారు. అనంతరం ఉపాధ్యాయుడు కారు.జె. ప్రవీణ్ కుమార్, మైనార్టీ నాయకులు షేక్ సలీం సంయుక్తంగా పలువురు పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రెవ.ఆనంద కుమార్, రెవ. ఆశిష్ గాబ్రియేల్ బేబీ సరోజ, రవి క్రీస్తుధారి, దయామూర్తి, సాల్మన్,రవి,యేసు దాస్, సంగీతరావు, డేవిడ్, వరదరాజు, విజయ జ్యోతి,రాజు, ప్రసన్న,దీపక్,ప్రసాద్,కిషోర్, యేషయా,సునీల్, సంఘ సభ్యులు, స్త్రీలమైత్రి మరియు యూత్ తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా క్రిస్మస్ వేడుకలు

విశాలాంధ్ర-మైలవరం: మండలంలోని 19 పంచాయతీలలో లోక రక్షకుడైన యేసు క్రీస్తు జన్మదిన వేడుకలను అంగరంగ వైభవంగా జరుపుకున్నారు. బుధవారం తెల్లవారుజామున నుంచి చర్చిలలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. క్రిస్మస్ సందర్భంగా చర్చ్ ఫాదర్లు క్రీస్తు జన్మ వృతాంతను క్రైస్తవ సోదరులకు వివరించి క్రీస్తును ఆదర్శంగా తీసుకొని నడవాలని తమ సందేశాన్ని వివరించారు. క్రిస్మస్ సందర్భంగా చర్చను విద్యుత్ కాంతులతో ప్రత్యేకంగా అలం కరించారు. కేక్ కట్ చేసుకొని హ్యాపీ క్రిస్మస్ మెర్రి క్రిస్మస్ అంటూ ఒకరినొకరు శుభాకాంక్షలు తెలుపుకుంటూ సంతోషంగా జరుపు కున్నారు. క్రైస్తవ సోదర సోదరి మణులకు మండల అధ్యక్షురాలు చేరెడ్డి సావిత్రి, చేరెడ్డి చెన్నకేశవ రెడ్డి, టీడీపీ రాష్ట్ర నేతలు సూర్య పెద్దిరాజు యాదవ్, కొండయ్య యాదవ్, క్లస్టర్ ఇంచార్జి రాజారెడ్డి, మాజీ ఎంపిటిసి నరసింహులు యాదవ్, అల్లంరాజు గంగాధర్ యాదవ్,మల్లెల రవీంద్ర రెడ్డి లు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు.

# కళాకారుడి హత్య దారుణం

విశాలాంధ్ర-గాలివీడు: మండలం బోరెడ్డిగారి పల్లె బస్టాఫ్ వద్ద ఈనెల 23 తెల్లవారుజామున జరిగిన కళా కారుడు మల్లెల వెంకటరమణ (25) దారుణ హత్య సంఘట నపై ప్రజాస్వామ్య హక్కుల పరిరక్షణ సంస్థ రాష్ట్ర సహాయ కార్యదర్శి ప్రముఖ న్యాయవాది టి. ఈశ్వర్ నేతృత్వంలో వివిధ ప్రజా సంఘాల నాయకులతో కలసి బుధవారం సంఘటన స్థలాన్ని పరిశీలించారు. కళాకారుడు వెంకటరమణ దారుణ హత్యకు గురైన ప్రాంతాన్ని సందర్శించి, హత్య జరగడానికి గల కారణాలను ప్రత్యక్ష సాక్షుల ను, గ్రామస్తులను నిజ నిర్ధారణ కమిటీ విచారణ జరిపింది. ఈ సందర్భంగా రాష్ట్ర హక్కులనేత ఈశ్వర్ విలేకరులతో మాట్లాడుతూ ఈ సంఘటనపై లక్కిరెడ్డిపల్లి సిఐ ని పోస్టుమార్టం నిర్వహించిన డాక్టర్ ను డీఎస్పీ కృష్ణమోహన్ ను విచారించవలసి ఉందని తెలియజేశారు. హత్య జరిగిన ప్రాంతంలో పోలీసులు వదిలేసిన ఆధారాల ను నిజనిర్ధారణ కమిటీ నాయకులు గుర్తించినట్లు ఆయన తెలియజేసారు. ఈకార్యక్రమంలో రజక సంఘం అధ్యక్షులు టీ.రమేష్ ప్రధాన కార్యదర్శి వి.శ్రీనివాసులు,ఏపీ వడ్డెర విద్యావంతులు వేదిక రాష్ట్ర కన్వీనర్ చంద్రశేఖర్, జిల్లా కార్యదర్శి మారుతి శంకర్,విద్యావంతులు వేదిక నాయకులు జీవానం దం, కోటకొండ రవిశంకర్, భోగేశ్వర్, బండల శీను, శ్రీరాములు, ఎరుకుల సంఘం జిల్లా అధ్యక్షులు రెడ్డయ్య తదితరులు నిజ నిర్ధారణ కమిటీలో పాల్గొన్నారు.

# సేవాగుణంలో దార్శనికుడు వాజ్ పేయి

విశాలాంధ్ర -కడప: రాజకీ య దురంధరుడు, సేవాగుణంలో దార్శనికుడిగా ప్రజల హృద యాలలో జరగని ముద్ర వేసు కున్న మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్పేయి దేశానికి అందించిన సేవలు ప్రశంసనీయమని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పోతుగుంట రమేష్ నాయుడు,జనసేనా పార్టీ పార్ల మెంటు ఇన్చార్జి యల్లటూరు శ్రీనివాస రాజు అన్నారు. రాజంపేటలో బుధవారం వాజ్పేయి శత జయంతి వేడుకలను అట్టహాసంగా నిర్వహిం చారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జాతికి శాంతి మంత్రం జపించడమే కాదు, యుద్ధ తంత్రం తెలుసునని నిరూపించిన నాయకుడని, సుపరి పాలనను పరిచయం చేసిన పరిపాలనాదక్షు డు..తన జీవితాన్ని భారతమాత సేవకై అంకితమిచ్చి న దేశభక్తుడు అన్నారు. శత్రువుల చేత కూడా శభాష్ అనిపించుకున్న అజాత శత్రువు.. అఖండ భారతం కోసం కలలు కన్న దార్శనికుడు. .తన కవిత్వం తో జాతి ఊపిరిలో నిత్యం నిలిచిన అమరుడు, మాజీ ప్రధాన మంత్రి, భారతరత్న అటల్ బిహారీ వాజ్ పేయి అన్నారు. శత జయంతి సందర్భంగా ఆ మహనీయుడికి శతకోటి వందనాలు సమర్పిస్తూ ప్రజలందరికీ సుపరిపాలన దినోత్సవ శు భాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమం లో ఎన్డీఏ నాయకులు టిడిపి మండల అధ్యక్షులు సుబ్బ నరస య్య నాయుడు, బిజెపి నాయకులు పి నాగేశ్వరరావు, టి కృష్ణ, టి హరి ప్రసాద్, సురేష్ రాజు, సునీత నారాయణ, వర్మ షబ్బీర్ అహ్మద్, హిమగిరి, గుణవర్మ, చంద్ర రాజు, కళ్యాణ్, సూర్యచంద్ర, వివి రమణ, రమణారెడ్డి, పప్పు శెట్టి సుబ్రహ్మణ్యం, రామయ్య తదితరులు పాల్గొన్నారు.

# ..30న దేశవ్యాప్త నిరసనలు

(మొదటి పేజీ తరువాయి) పదవుల్లో ఉంటూ అధికారాన్ని చలాయిస్తున్న భారతీయ జనతా పార్టీ భారత జాతి ముద్దుబిడ్డ, బహుజనుల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ను తలుచుకుంటే ఏమొ స్తుంది అంటూ అవాకులు చెవాకులు పేలిన కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా మాటల వెనుక ఆర్ఎస్ఎస్ మనువాద ఎజెండా దాగి ఉన్నదన్నారు. మనసు నిండా మనువాదాన్ని నింపుకొని అంబేద్కర్ విగ్రహాలకు నివాళులర్పించే బిజెపి నేతలకు రాజ్యాంగబద్ధ పదవుల్లో కొనసాగే నైతిక హక్కు లేదన్నారు. స్వాతంత్ర పోరాటంలో పాత్రలేని బిజెపి నేతలు దేశం, దేశభక్తి గురించి మాట్లాడే అర్హత లేదన్నారు. దేశ స్వాతంత్రం కోసం అవిశ్రాంత పోరాటం సాగించిన జాతిపిత గాంధీజీని పొట్టన పెట్టుకున్న గాడ్సే వారసులు స్వాతంత్ర సమరయోధుల క్యారెక్టర్ అసాసి నేషన్ కు పాల్పడుతున్నారని వారు ఆరోపించారు. అమిత్ షా ఒక ఉద్దేశపూర్వకంగానే భారత రాజ్యాంగం స్థానంలో సనాతన ధర్మాన్ని చొప్పించేందుకే అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలకు పాల్పడ్డాడని ఆరోపించారు. దేవుడు దైవం కలవారల సృష్టినని మనుషులంతా ఒకటేనని మను ధర్మ శాస్త్రాన్ని మంటల్లో తగలబెట్టి బుద్ధిజాన్ని స్వీకరించిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆలోచనలను అమిత్ షా లాంటి ఆర్థిక నేరగాళ్లు ఆపలేరని అన్నారు. తక్షణం అమిత్ షా ను మంత్రి పదవి నుంచి బర్త్ రఫ్ చేసి, భారత జాతికి బహిరంగ క్షమాపణ చెప్పాలని వారు డిమాండ్ చేశారు.

**జమిలి ఎన్నికలు ప్రజాస్వామ్యం, సమాఖ్య వాదంపై దాడి:** ఒక దేశం, ఒక ఎన్నిక ప్రతిపాదనను వామపక్షాలు నిర్ద్వంద్వంగా వ్యతిరేకించాయి. ఇందుకోసం రాజ్యాంగ సవరణ బిల్లుతో సహా రెండు బిల్లులను ప్రభుత్వం పార్లమెంట్లో ప్రవేశపెట్టింది. రాజ్యాంగానికి ప్రతిపాదించిన సవరణలు సమాఖ్య వ్యవస్థపైన, రాష్ట్రాల శాసనసభలు, వాటిని ఎన్నుకున్న ప్రజల హక్కులపై నేరుగా దాడి చేయడ మేనని వారు విమర్శించారు. శాసనసభల ఐదేళ్ళ కాలపరిమితిని ఏకపక్షంగా మిగతా కుదించడం అధికార కేంద్రీకరణ దిశగా తీసుకున్న చర్య అని, ఇది ప్రజల అభిమతానికి విరుద్ధమని వారు విమ ర్శించారు. రాష్ట్ర శాసన సభల అయిదేళ్ల పదవీ కాల పరిమితిని కుదించడమేనని అన్నారు. ఒక దేశం, ఒక ఎన్నిక ప్రతిపాదనకు వ్యతిరేకంగా దేశవ్యాప్త ప్రచారం నిర్వహించాలని కూడా వామపక్షాలు నిర్ణయించాయి. ఎన్నికల నిర్వహణ నిబంధనలకు తీసుకొచ్చిన సవర ణను కూడా ఉపసంహరించుకోవాలని వామపక్షాలు డిమాండ్ చేశాయి. సిసిటివి కెమెరా, వీడియో ఫుటేజ్ వంటి ఎలక్ట్రానిక్ రికార్డులను బహిరంగంగా తనిఖీ చేయడానికి గల హక్కును ఈ సవరణతో రద్దు చేశారని వామపక్ష పార్టీలు విమర్శించాయి. ఈ కార్యక్రమంలో సిపిఐ నగర కార్యదర్శి ఎన్ వెంకట శివ, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు బి మనోహర్, రామ్మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధుని మృతదేహం లభ్యం

విశాలాంధ్ర -రామాపురం: ఈనెల 19న ప్రేమాలయం వృద్ధాశ్రమంలోని వెంకటరెడ్డి (70) వృద్ధుడు అదృశ్యమై నట్లు వృద్ధుని భార్య ఫిర్యాదు మేరకు పోలీ సులు మిస్సింగ్ కేసు నమోదు చేశారు. 25 తేదీ బుధవారం ప్రేమాలయం ఎదురుగా ఉన్న బండరాలలో శవమైకనిపించాడు పులివెందుల మండలం బాక రాపురం చెందిన వెంకటరెడ్డి విశ్రాంత అధ్యాపకుడు గత మూడు సంవత్సరాల నుండి ప్రేమాల యం లోని వృద్ధాశ్రమంలో ఉంటున్నాడు. మతిస్థిమితం లేక మాత్రలు వాడేవాడని భార్య ఫిర్యాదులో పేర్కొన్నారు కాగా నేడు వెంకటరెడ్డి బండ రాళ్ల మధ్యలో శవమై కనిపించాడు పోలీసులు పోస్టుమార్టం నిమిత్తం శవాన్ని లక్కిరెడ్డి పల్లి ఆసుపత్రికి తరలించారు.

## సిమెంటు రోడ్ల నాణ్యత భేష్

విశాలాంధ్ర-గాలివీడు: మండలంలో ఉపాధి నిధుల ద్వారా పలు గ్రామాల్లో సీసీ రోడ్ల నిర్మాణం పూర్తి కావచ్చిందని,సంక్రాంతికి గోకులాల్లో పశువులు దర్శనమివ్వాలని డ్వామా పీడీ వెంకతరత్నం అన్నారు.ఆయన బుధవారం గోరాన్ చెరువు,అరవీడు గ్రామాల్లో సీసీ రోడ్లు,గోకులాల నాణ్యతను పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడు తూ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధిహామీ ద్వారా సిమెంట్ రోడ్లు నిర్మించడమే ప్రభుత్వ ధ్యేయం అన్నారు. గాలివీడు మండలానికి సంభందించి సీసీ రోడ్లు దాదాపు 90 శాతం పనులు పూర్తయ్యాయని సంతృప్తిని వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో పలువురు టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

## రక్తదానం ప్రాణదానంతో సమానం

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: పట్టణంలోని స్థానిక ప్రియ భవన(మెడినోవ) హాస్పిటల్ నందు చికిత్స పొందుతున్న డి.హుస్సేన్ బేగ్ అనే వ్యక్తికి రక్తం తక్కువగా ఉండటంతో బీ పాజిటివ్ రక్తం అత్యవసరం కాగా వారు మే ఐ హెల్ప్ యూ ఫౌండేషన్ ఫౌండర్ మోరె లక్ష్మణ్ రావును సంప్రదించగా వారు వెంటనే స్పందించి మే ఐ హెల్ప్ యూ ఫౌండేషన్ సభ్యుడు పి.సల్మాన్ ఖాన్, సురక్ష బ్లడ్ బ్యాంక్ నందు బి పాజిటివ్ రక్తదానం చేయించారు. ఈ కార్యక్రమంలో ఫౌండర్ మోరే లక్ష్మణ్ రావు తదితరులు పాల్గొన్నారు. రక్తదాత అయినటువంటి సల్మాన్ ఖాన్కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఎవరైనా దాతలు ఉంటే 82972 53484, 91822 44150 అనే నంబర్లకు సంప్రదించాలని కోరారు.

## సీఎం చంద్రబాబును కలిసిన వీరాభిమాని

**విశాలాంధ్ర – పులివెందుల :** పులివెం దులకు చెందిన షేక్ గౌస్ బాషా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ను కలిసి తన మొక్కును తీర్చుకున్నాడు. 2019 నుండి చంద్రబాబునాయుడు తిరిగి మళ్లీ ముఖ్యమంత్రిగా ప్రమాణం స్వీకారం చేసే వరకు తన తల నీలాలు పెంచుకుంటూ పాదాలకు చెప్పులు వేసుకోకుండా గత ఐదు సంవత్సరాల నుండి పట్టుదల దీక్షతో గడిపాడు. 2024లో కూటమి ప్రభుత్వం ఏర్పడి తిరిగి మళ్లీ చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి గా ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి చొరవతో విజయవాడలోని ముఖ్యమంత్రి కార్యాలయంలో కలవ డం జరిగింది. చంద్రబాబు నాయుడు గారు మాట్లాడుతూ కఠోర దీక్ష పట్టుదలతో ఉన్న గౌస్ ను అభినందించడం జరిగింది. ఎప్పుడు ఏ అవసరం వచ్చినా నేను అండగా ఉంటానని చెప్పడం జరిగింది. గౌస్ కూడా ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి కి ధన్యవాదాలు తెలిపారు.

## రాష్ట్ర వక్ఫ్ బోర్డ్‌కు ఎంపికైన దావూద్ బాషా

**విశాలాంధ్ర– కడప కార్పొరేషన్:** రాష్ట్ర వక్ఫ్ బోర్డ్ కు దావూద్ భాష ఎన్నికైనందుకు సంతోష్ దగ్గర విషయమని హిందూపురం మాజీ ఎం.ఎల్.ఎ అబ్దుల్ గని అన్నారు. బుధవారం కడప నగరం లోని నూర్జహాన్ కళ్యాణమండపం లో హిందూపురం మాజీ శాసనసభ్యులు అబ్దుల్ ఘని మాట్లాడుతూ విద్యావంతుడు మతగురువు అయినదావూద్ భాషా పేరును ప్రతిపాదించి ఆయన నియామకానికి కారకులైన కడప శాసనసభ్యురాలు మాధవి కి, జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పొలిట్ బ్యూరో సభ్యులు శ్రీనివాస రెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. వక్ఫ్ అస్తుల పరిరక్షణ కలిసికట్టు గా పనిచేద్దాం అని అబ్దుల్ ఘని పిలుపునిచ్చారు అనంతరం సయ్యద్ దావూద్ భాషా ను సత్కరించా రు. ఈ కార్యక్రమం లో "ఉమ" రాష్ట్ర అధ్యక్షులు షంషుద్దీన్ , న్యాయవాది అతావుర్ రెహ్మాన్,అబ్దుల్ ఖయుమ్ ఖాన్, బషీర్, జాబీవుర్ రెహ్మాన్, అరిష్ అహ్మద్ లు పాల్గొన్నారు.

## షంషీర్‌ఖాన్‌ను పరామర్శించిన రవిశంకర్‌రెడ్డి

**విశాలాంధ్ర– కడప కార్పొరేషన్:** ఇటీవల హైదరాబాద్ నగరంలో ప్రమాదవశాత్తు యాక్సిడెంట్ అయ్యి కాలు విరిగిన ఆప్ కి ఆవాజ్ రాష్ట్ర కోశాధికారి షంషీర్ ఖాన్ ను రాయలసీమ కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర కార్యదర్శి రవిశంకర్ రెడ్డి ఆప్ కి ఆవాజ్ రాష్ట్ర కార్యదర్శి మక్బూల్ బాషా రాష్ట్ర కమిటీ సభ్యులు చాన్ భాష సయ్యద్ షాజ హాన్ లు బుధవారం కడప నగరంలోని షంషీర్ ఖాన్ నివాసానికి వెళ్లి మంచి చెడ్డలు ఆరోగ్యము విషయాలు అడిగి తెలుసుకోవడం జరిగినది. సందర్భంగా వారు మాట్లాడుతూ, ఆప్ కి ఆవాజ్ రాష్ట్ర కోశాధికారి షంషీర్ ఖాన్ రెండు వారాల క్రితం హైదరాబాదులో రోడ్డు సైడ్ నిలబడి ఉండగా అతివేగంగా కారు వచ్చి కంట్రోల్ తప్పి ఎదురుగా ఉన్న వాహనాల ఢీకొట్టడం వల్ల ప్రమాదవశాత్తు షంషీర్ కాలు విరిగిపోయింది కాలిరగటంతో హైదరాబాదులో చికిత్స పొంది కడపకువచ్చిన సందర్భంగా ఆయనను నివాసానికి వెళ్లి పరామర్శించడం జరిగింది అని వారన్నారు.

## రేపటి పోరుబాటను విజయవంతం చేయండి: వైసిపి

**విశాలాంధ్ర -పులివెందుల:** ఏన్ డియే కూటమి ప్రభుత్వ పాలనలో పెరిగిన విద్యుత్ ఛార్జీలను వ్యతి రేకిస్తూ వైసిపి ఆధ్వర్యంలో శుక్రవారం చేపట్టనున్న పోరుబాట కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వైసిపి విజ్ఞప్తి చేసింది. ఆ మేరకు పులివెందుల నియోజకవర్గ వ్యాప్తంగా నాయకులు, కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చింది. ఈ సందర్భంగా వైసిపి నాయకులు మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి, వైసిపి మున్సిపల్ ఇన్ ఛార్జి వైఎస్ మనోహర్ రెడ్డి, వైసిపి తొండూరు మండల ఇన్ ఛార్జి వైఎస్ మదన్ మోహన్ రెడ్డి పాల్గొంటాన్నారు. కావున నియోజకవర్గ పరిధి లో ఉన్న ప్రతి వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు, చైర్మెన్ లు,మాజీ చైర్మెన్ లు,కౌన్సిలర్ లు , మాజీ కౌన్సిలర్ లు, మండలాల నాయకులు, జెడ్పీటీసీలు మాజీ జడ్పీటీసీలు, ఎంపిపి లు,మాజీ ఎంపీపీలు, ఎంపీటీసీలు,మాజీ ఎంపీటీసీలు,సర్పంచ్ లు,మాజీ సర్పంచ్ లు,జేఏసీ ఇన్చార్జులు,మాజీ డైరెక్టర్ లు, వైఎస్సార్సీపీవిద్యార్థి, విభాగం నాయ కులు, యువజన విభాగం నాయకులు, మహిళలు, బూత్ కమిటీ కన్వీనర్లు,,కులసంఘల నాయకులు, వ్యాపార సంఘాల నాయకులు,వైఎస్ కుటుంబ అభిమానులు, కార్యకర్తలు పెద్ద యెత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## క్రిస్మస్ వేడుకల్లో ఎమ్మెల్యే ఆకేపాటి

**విశాలాంధ్ర రైల్వేకోడూరు:** అరాచక పాలన జరుగుతున్న సమయంలో ఏసుక్రీస్తు లోకానికి వచ్చారని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రాజంపేట శాసనసభ్యులు ఆకేపాటి అమర్ నాథ్ రెడ్డి పేర్కొన్నారు.క్రిస్మస్ పండుగకు వైసిపి రాష్ట్ర అధికార ప్రతినిధి,మాజీ ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు ఆహ్వానం మేరకు బుధవారం ఉదయం రెడ్డివారి పల్లికి వచ్చి క్రిస్మస్ వేడుకలలో పాల్గొని మాట్లాడా రు. ఏసుక్రీస్తు త్యాగామూర్తి రాకను లోకం పరవశంతో స్వాగతిం చిందన్నారు. అమర్ నాథ్ రెడ్డి పార్టీ కార్యకర్తలతో కలివిడిగా తిరుగుతూ అభివాదం చేస్తూ నవ్వుతూ, నవ్విస్తూ కార్యకర్తల్లో ఉత్సాహాన్ని నింపారు.కొరముట్ల శ్రీనివాసులు మాట్లాడుతూ ప్రపంచ మానవాళి అశాంతితో బాధపడుతున్న సమయంలో శాంతి సమాధానాలు ఇచ్చేందుకు వచ్చారన్నారు.పాపులను కరుణించే రక్షకుడిగా పశు వుల పాకలో జన్మించారన్నారు. భక్తిశ్రద్ధలతో చర్చీలలో ప్రార్థనలు చేశారు.వచ్చిన వైసిపి నాయకులు కార్యకర్తలు కొరముట్ల శ్రీనివాసులు ను శాలువాలతో ముంచెత్తారు.అతిథులకు పసందైన విందు ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు రామిరెడ్డి ధ్వజారెడ్డి, కొండూరు అజయ్ రెడ్డి, పంజం సుకుమార్ రెడ్డి, పాలెంకోట రత్నమ్మ,వైఎస్ అన్వర్ భాష, సిహెచ్ రమేష్ బాబు, వత్తలూరు సాయికిషోర్ రెడ్డి, చెవ్వు శ్రీనివాసులరెడ్డి, మారెళ్ళ రాజేశ్వరి, బందారు మల్లిఖార్జున,రౌఫ్, అంజనేయులు,నాయని హరికృష్ణారెడ్డి, మల్లు కృష్ణారెడ్డి,దార్ల చంద్రశేఖర్ కోటగుండ్ల గోపి, దొమ్మరాజు సుబ్రమణ్యంరాజు, కంచర్ల రమణారెడ్డి, గౌతంరెడ్డి, డివి రమణ,దామర్ల శిద్దయ్య,నందా బాల,దమ్ము రఘు,లింగం లక్ష్మీకర్, దామర్ల గణేష్, తదితరులు పెద్ద ఎత్తున పాల్గొని క్రిస్మస్ శు భాకాంక్షలు తెలిపారు.

## ..జయప్రదం చేయండి

(మొదటి పేజీ తరువాయి) నాష్యమైన విద్యుత్ అందిస్తామని చెప్పిన చంద్రబాబు ప్రస్తుతం ప్రభుత్వం ఏర్పడిన 6నెలలకే విద్యుల్ బిల్లులు పెంచారని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్ర బాబు ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన హామీ మేరకు విద్యుత్ బిల్లులు పెంచ కూడదని ఇందుకోసం తాము నిరసనతో పాటు రిలే దీక్షలు, నిరా హారదీక్షలను చేపడుతున్నట్లు తెలిపారు. రాష్ట్రంలోని 175నియోజక వర్గాల్లో జరిగే ఈ నిరసనలో భాగంగా పట్టణంలో జరిగే ర్యాలీ వసంతపేటలోని సాయిబాబా దేవస్దానం నుండి ప్రారంభమై వన్ టౌన్ సర్కిల్, గాంధీ రోడ్డు, మున్సిపల్ ఆఫీస్ రోడ్డు మీదుగా పవర్‌హౌస్ రోడ్డు వరకు నిర్వహించి అక్కడ నిరసన చేస్తామని అనంతరం డీఈకి వినతిపత్రం అందిస్తా మని వివరించారు. ముఖ్యమంత్రి చంద్ర బాబు అమలు కానీ హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేశారని ఆరోపించారు. తన ఓటమికి కారణం జగన్‌మోహన్ రెడ్డి నిజాయితీ, చంద్రబాబు అబద్దాలు అని తెలిపారు. ఇచ్చిన హామీలను అమలు చేయని ప్రభుత్వం ప్రజాగ్రహానికి గురికాక తప్పదని అన్నారు. ఈ కార్యక్ర మంలో వైసీపీ రాష్ట్ర అదనపు కార్యదర్శి పోరెడ్డి నరసింహారెడ్డి, కౌన్సిలర్లు వంశీధర్ రెడ్డి, నాగేంద్ర రెడ్డి, సోములవారిపల్లె ఎంపీటీసీ వెంకటేష్, నాయకులు భీమునిపల్లె నాగ రాజు, మార్తల ఓబుల్ రెడ్డి పాల్గొన్నారు.

## తప్పుడు సలహాలు, సూచనలతోనే ఆరోపణలు

**విశాలాంధ్ర– ప్రొద్దుటూరు:** మాజీ ఎమ్మెల్యే రాచమల్లు ప్రసాద్ రెడ్డి, వైస్ చైర్మెన్ బంగారు రెడ్డిలు తప్పుడు సలహాలు, సూచనలతోనే తనపై ఆరోపణలు చేస్తున్నారని కొత్తపల్లె సర్పంచ్ కొనిరెడ్డి శివచంద్రా రెడ్డి పేర్కొన్నారు. బుధవారం పట్టణంలోని స్థానిక నెహ్రూ రోడ్డులోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తనపై బురద చల్లాలనే ప్రయత్నమే తప్ప నా ప్రశ్నలకు సమాధా నాలు ఇవ్వలేదన్నారు. సుందరయ్య కాలనీలో తాను అవినీతికి పాల్పడినట్లు చెబుతున్న వారు పరిశీలనకు వస్తే తానే స్వయం గా వారికి తీసుకొని వెళ్తానని, తాను అవినీతికి పాల్పడలేదని అగస్త్యేశ్వరాలయంలో ప్రమాణం చేసేందుకు సిద్ధమని సవాల్ విసిరారు. తాను అపార్ట్‌మెంట్ టాప్ కనెక్షన్ కోసం ఎక్కడ డబ్బు తీసుకున్నానో నిరూపించాలని కోరారు. కేవీఆర్ కాలనీ వైకాపా హయాంలోనే రోడ్లు వేశామని, అక్కడ 34లక్షల పనికి రూ. 7లక్షలు జీఎస్టీ అయిందని తెలిపారు. కొత్తపల్లె పంచాయ తీలో 3 సచివాలయాలను నిర్మించానని ఇంకా రెండు పెండింగ్ లో ఉన్నాయని తెలిపారు. ఒక ప్రముఖ ఆర్యవైశ్య నాయకునికి వారు చెల్లించాల్సిన డబ్బు విశయంలో స్మశానంలో స్థలం ఇచ్చిన విశయం వాస్తవం కాదా అని ప్రశ్నించారు. రాచమల్లు, బంగారు రెడ్డిల అరాచకాలు చూడలేనే కనే ప్రజలు ఓడించారని, ఇటీవలే కొత్తపల్లె పంచాయతీలో జరిగిన వార్డ్ మెంబర్ ఎన్నికలలో మీ పరిస్థితి గుర్తు లేదా అన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ వంగనూరు మురళీధర్ రెడ్డి, టౌన్ బ్యాంక్ డైరెక్టర్ సుబ్బారెడ్డి, దుగ్గిరెడ్డి రఘునాథరెడ్డి, దస్తగిరి పాల్గొన్నారు.

## తీవ్రంగా గాయపడిన కార్మికుడిని ఆదుకుందాం

**విశాలాంధ్ర –కడప:** తీవ్రంగా గాయపడిన భవన నిర్మాణ నాయకుడు లక్ష్మీకాంత్ బుధవారం ఉదయం రాజంపేట ఎన్టీఆర్ కాలనిలో ఇంటి స్లాప్ వేసే క్రమంలో ప్రమాదవశాత్తు చేయి లిఫ్ట్ మెషీన్ లోకి పోవడం వలన చేయి పూర్తిగా నలిగి పోవడం జరిగిందని ఆ కుటుంబాన్ని మానవతా దృక్పథంతో సహచర కార్మికులు ఏకమై వారి కుటుంబానికి ఆర్థికంగా అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందించడానికి ముందుకు రావాలని భవన నిర్మాణ కార్మిక సంఘం అన్నమయ్య జిల్లా అధ్యక్షులు గాలి చంద్ర పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గాయపడిన కార్మికుడికి ఆపరేషన్ చేయాలని వైద్యులు సూచించారన్నారు. ఈ మేరకు దాదాపు రూ 80 వేల రూపాయలు ఖర్చు అవుతుందని తెలిపారు. అందుకు సంబంధించిన భవన యజమానులు కూడా ఆదుకోవాలన్నారు.

## ఘనంగాక్రిస్టమస్ వేడుకలు

**విశాలాంధ్ర -బ్రహ్మంగారి మఠం:** మండల పరిధిలోని గ్రామాలలో క్రిస్టమస్ వేడుకలు ఘనంగా క్రైస్తవ సోదరులు ఘనంగా నిర్వహించారు. క్రిస్టమస్ పండగ సందర్భంగా చర్చిలన్నీ విద్యుత్ అలంకరణతో పూల అలంకారాలు వాడవాడలో చర్చిలన్నీ ముస్తాబై క్రైస్తవ సోదరులంతా క్రిస్టమస్ పండుగలో దివ్య బల్లి పూజలో పాల్గొన్నారు. బాల యేసు, పుట్టిన సందర్భంగా చర్చిలలో కేకును కట్ చేసుకుని క్రిస్టమస్ పండుగను బాల యేసు జన్మదినం వేడుకలు ఘనంగా నిర్వహించారు. బ్రహ్మంగారిమఠం విచారణ గురువులు ఫాదర్ రేవ శ్యామ్ సుందర్, నంది పల్లె రేకలకుంట డి చౌదరివారిపల్లె పలుగురాళ్లపల్లె, అమగంపల్లి సోమిరెడ్డి పల్లె మద్ది రెడ్డి పల్లె, జింక నగర్, సి హెచ్ ఐ , సీ యోన్ ప్రార్థన మందిరాలు పాస్టర్లు అంత భక్తి శ్రద్ధలతో ప్రత్యేక ప్రార్థనలను చేసి క్రైస్తవ సోదరులంతా కొత్త బట్టలు ధరించి ప్రత్యేక ప్రార్థనలు పాల్గొన్నారు.

## కొత్తపేటలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: ప్రొద్దుటూరు మండలంలోని కొత్తపేట గ్రామంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అదనపు కార్యదర్శి పోరెడ్డి నరసింహారెడ్డి, ఆయన మామ గుద్దేటి వెంకట సుబ్బారెడ్డి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సంధర్భంగా క్రిస్మస్ ట్రీని ప్రత్యేకంగా అలంకరించి కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా పోరెడ్డి నరసింహా రెడ్డి మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా కొత్తపేటలో తమ మామ గుద్దేటి వెంకటసుబ్బారెడ్డి ఆధ్వర్యంలో ఆనవాయితీగా సంవత్సరం సంవత్సరం చేస్తున్నామని, క్రిస్మస్ ట్రీని ఘనంగా ఊరేగిస్తూ రామాపురం చర్చి వద్దకు తీసుకెళ్లామని వివరించారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు కాకర్ల నాగేశారెడ్డి, పాతకోట బలరామిరెడ్డి, గోనా ప్రభాకర్ రెడ్డి, యాకోబ్, పోరెడ్డి కుటుంబ సభ్యులతో పాటు చర్చి పెద్దలు పాల్గొన్నారు.

## ప్రపంచ తెలుగు రచయితల మహాసభలకు భవానీ శంకర్‌కు ఆహ్వానం

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: ఈనెల 28, 29వ తేదీలలో విజయవాడలో జరుగుతున్న ఆరవ ప్రపంచ తెలుగు రచయితల మహాసభలకు "జాతీయవాద రచయితల సంఘం" ఎన్‌డబ్ల్యూవి కార్యదర్శి, కవి డా.భవానీ శంకర్‌కు ఆ సంఘం ప్రధాన కార్యదర్శి డా.పూర్ణ చందు నుంచి ఆహ్వానం అందినట్లు ఆయన తెలిపారు. రెండు రోజుల పాటు జరిగే ఈ మహాసభలలో 29వ తేది ఆదివారం చెరుకూరి రామోజీరావు సభావేదికపై సాహితీ సంస్థల ప్రతినిధుల సదస్సులో ఆచార్య యార్లగడ్డ లక్ష్మి ప్రసాద్ అధ్యక్షతన జరిగే సభలో వక్తగా పాల్గొనవలసిందిగా వారు కోరినట్లు భవాని శంకర్ తెలిపారు. దాదాపు 2వేల మంది ప్రతినిధులు పాల్గొనే ఈ సభలో ఎన్‌డబ్ల్యూవి పక్షాన పాల్గొంటున్నట్లు తెలిపారు. గతంలో జరిగిన ఐదవ ప్రపంచ తెలుగు మహాసభలలో పాల్గొని తాను రచించిన "భారతీయ హృదయ బాష్యం" శతకమును తెలుగు భాషోద్యమకారులు మహాసభల అధ్యక్షులు డా.మండలి బుద్ధప్రసాద్ గారు ఆవిష్కరించి భవానీ శంకర్‌ను ఘనంగా సన్మానించారు.

## సభ్యత్వ నమోదులో పాల్గొన్న బచ్చల వీరప్రతాప్

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: ప్రొద్దుటూరు మండలంలోని గోపవరం పంచాయతీలో జరుగుతున్న తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో యువ నాయకుడు బచ్చల వీరప్రతాప్ పాల్గొన్నారు. ఈ సంధర్భంగా ఆయన ఇంటింటికి వెళ్లి తెలుగుదేశం క్రియాశాలక సభ్యత్వ నమోదుపై కలిగే ప్రయోజనాలను ప్రజలకు వివరించారు. రూ.100తో సభ్యత్వం తీసుకుంటే రూ.5లక్షల వరకు ప్రమాద భీమా వర్తిస్తుందని వివరించారు. కార్యకర్తలకు అనేక రకమైన ప్రయోజనాలు ఉంటాయని వివరించారు. కార్యకర్తలకు ఏ కష్టం వచ్చిన ఆదుకునే పార్టీ తెలుగు దేశం పార్టీ అని అన్నారు. ఈ కార్యక్రమంలో జిసి పుల్ల య్య, మిలటరీ మోహన్ రెడ్డి, శ్రీను, మల్లెల భాస్కర్‌రెడ్డి, నరేష్, రాఘవ, ఆచారి, దొడియం సుబ్బారెడ్డి, శ్రీనివాసు ల రెడ్డి, ధనియాల జయరామ్ రెడ్డి పాల్గొన్నారు.

### నేడు సిపిఐ శతవార్షికోత్సవ సందర్భంగా...

# జిల్లా వ్యాప్తంగా జెండా ఆవిష్కరణలు

### సిపిఐ జిల్లా కార్యదర్శి గాలిచంద్ర

విశాలాంధ్ర- కడప రూరల్ : సిపిఐ శత వార్షికోత్సవాల సందర్భంగా నేడు జిల్లావ్యాప్తంగా పార్టీ జెండా ఆవిష్కరణలు చేసేందుకు పార్టీ శ్రేణులు సిద్ధమైనట్లు ఆ పార్టీ జిల్లా కార్యదర్శి గాలిచంద్ర వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) 1925 డిసెంబర్ 26న కాన్పూర్ లో ఆవిర్భవించి 2024 డిసెంబర్ 26 నాటికి 100 సంవత్సరాలు పూర్తి చేసుకుని శత జయంతి ఉత్సవాలు నిర్వహించుకోబోతున్నది. నాటి నుండి నేటి వరకూ దేశ సమైక్యత, సమగ్రత కోసం సమరశీల పోరాటాం చేస్తూనే ఉన్నది. దేశ స్వాతంత్ర్యం కోసం మీరట్, పెషావర్ కుట్రకేసులు, నిర్బంధాలను, నేషేధాలను, అరెస్టులు, జైలు, తుపాకీ తూటాలను, ఉరికంబాలను లెక్కచేయకుండా జనంలో పోరాటం, జైలులో పోరాటం చేసి రవి అస్తమించని సామ్రాజ్యవాద బ్రిటీష్ పాలకులనుండి దేశాన్ని విముక్తి చేయడంలో అగ్రభాగాన నిలిచింది. భూమికోసం, భుక్తికోసం, విముక్తి కోసం తెలంగాణా సాయుదపోరాటం, పున్నప్రవాయిలార్, తెబాగా ఉద్యమం చేపట్టి పేదలకు భూమి పంపిణీ చేయడంలో ఎందరో వీరుల ప్రాణత్యాగాలు అజరామర మైనది. బ్యాంకుల జాతీయకరణ, రాజభరణాల రద్దు, భూ సంస్కరణ చట్టం సాధించింది. కార్మికుల పనిగంటలు, కనీసవేతన చట్టం, జాతీయ గ్రామీణ ఊపాధి హామీ చట్టం, సమాచార హక్కుచట్టం, విద్యాహక్కు చట్టం, ఆహార భద్రతా చట్టం తీసుకురావడంలో కీలకపాత్ర పోషించింది. విద్యారంగ సమస్యలపై, నిరుద్యోగ సమస్యపై, దళిత, గిరిజన, మహిళలు, మైనారిటీల సమస్యలపై, ప్రభుత్వ రంగ సంస్థల పరిరక్షణకోసం, వ్యవసాయరంగ పరిరక్షణ కోసం, ఆర్థిక, రాజకీయ, సామాజిక న్యాయం, సమగ్రాభివృద్ధి సాధన కోసం పోరు సాగిస్తున్నది అన్నారు. మూడోసారి అధికారంలోకి వచ్చిన మోదీ ప్రభుత్వాన్ని నల్లధనం వెలికితీత, పన్నుల భారం తగ్గింపు, ధరల నియంత్రణ, ప్రతి అకౌంట్లో లక్షల డబ్బు జమ వంటి ఎన్నికల హామీల అమలుకోసం, సంపద సృష్టిలో భాగస్వామ్యమవుతున్న కార్మికులు, కర్షకులను దోపిడీ చేసే చట్టాలకు వ్యతిరేకంగా ఉద్యమిస్తున్నది. ప్రజలు, ప్రజా సమస్యలు పూర్తిగా పక్కకు నెట్టి ప్రజల మధ్య వైషమ్యాలు రెచ్చగొట్టి తినే తిండిపైన, కట్టుకునే బట్టపైన ఆంక్షలు విధించి, కులం పేరుతో, మతం పేరుతో, బావం పేరుతో, భాషపేరుతో, సనాతన ధర్మం సిఏఏ, ఎన్ఆర్సి, ఎన్పిఆర్, వక్ఫ్ చట్ట సవరణ, బ్రాడ్కాస్టింగ్ నియంత్రణ పేరుతో, దళితులపై, మహిళలపై, మైనారిటీలపై సంఘపరివార్ సాగిస్తున్న నరమేధానికి వ్యతిరేకంగా ప్రజలను చైతన్యంచేసి ఉద్యమిస్తున్నది. ఫెడరల్ స్ఫూర్తికి విరుద్ధంగా రాష్ట్రాలకు ఉన్న హక్కులను కాలరాస్తూ, స్వతంత్ర దర్యాప్తు సంస్థలను రాజకీయ స్వార్థానికి దుర్వినియోగం చేస్తున్న ఫాసిస్టు, నిరంకుశ పాలనపై సమైక్యపోరు సాగిస్తున్నది. విభజన హామీలయిన రాష్ట్రానికి ప్రత్యేక హెూదా, వెనకబడిన రాయలసీమకు ప్రత్యేక ప్యాకేజీ, జాతీయ హెూదా కలిగిన పోలవరం పూర్తికి నిధులు, కడపలో ఉక్కు ఫ్యాక్టరీ ఏర్పాటు, ఆర్థిక లోటు భర్తీ, విద్యా, వైద్య సంస్థల సాధనకై దశలవారి పోరాటాలను సాగిస్తున్నది. భచావత్ ట్రిబ్యునల్ కేటాయింపులకు భిన్నంగా మిగులు జలాలను కూడా పంపిణీ చేస్తూ బ్రిజేష్కుమార్ ట్రిబ్యునల్ వెనకబడిన రాయలసీమకు వ్యతిరేకంగా చేసిన మరణశాసనాన్ని సమర్థిస్తూ సుప్రీంకోర్టులో అఫిడవిట్ దాఖలు చేయడం, కృష్ణా జలాలపై పునఃసమీక్ష పేరుతో బ్రిజేష్కుమార్ ట్రిబ్యునల్కు బాధ్యతలు కట్టబెట్టి సీమను శాశ్వతంగా ఎడారి చేసే చర్యలకు వ్యతిరేకిస్తూ ఆందోళన సాగిస్తున్నది. గత పది సంవత్సరాలుగా రాష్ట్రంలో పాలించే పాలకులెవరైనా కేంద్రంలో బిజెపితో అంటకాగుతూ రాష్ట్ర అభివృద్ధికి అవసరమయిన నిధులు రాబట్టకుండా, కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక చట్టాల రూపకల్పనలో బేషరతుగా మద్దతు తెలపడాన్ని వ్యతిరేకిస్తూ వస్తున్నది. ప్రాజక్టులు, పరిశ్రమలు, మౌలిక సదుపాయాలకు అవసరమయిన నిధులు కేటాయించి వ్యవస్థలో సంస్థలను నెలకొల్పి తద్వారా ప్రజలకు ఉపాధి కల్పించడంతో పాటు సంక్షేమాన్ని కల్పించే పాత్రనుండి తప్పుకుని నగదు బదిలీ పథకం పేరుతో బటన్ నొక్కి ఇదే సంక్షేమం, అభివృద్ధి అనే వాదనను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నది. ప్రజలను పట్టి పీడిస్తున్న ల్యాండ్, స్యాండ్, మైన్, వైన్ పాలసీను సమూలంగా మార్పులు చేసి ప్రజలు ఆర్థికంగా చితికిపోకుండా కాపాడాలని డిమాండ్ చేస్తున్నది. ఉద్యోగ, ఉపాధ్యాయులకు రావాల్సిన డి.ఏ బకాయిలు ఇవ్వాలని, సిపిఎస్ రద్దు చేసి పాత పెన్షన్ కొనసాగించాలని, కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులరైజ్ చేసి అసంఘటిత కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని పోరాటాలు చేస్తున్నది. అతివృష్టి, అనావృష్టితో అప్పుల ఊబిలో కూరుకుపోతున్న అన్నదాతను ఆదుకోవాలని, రాయతీలను పునరుద్ధరించి వ్యవసాయరంగాన్ని పరిరక్షించాలని ఉద్యమిస్తున్నది. రాష్ట్ర విభజన సందర్భంగా ఏర్పాటయిన శివరామక్రిష్ణయ్య కమిటీ సిఫారసు లు పరిగణలోకి తీసుకుని అభివృద్ధిని వికేంద్రీక రించాలని అన్ని విదాలా దగాపడ్డ, వెనకబడ్డ రాయలసీమలో తెలంగాణా తరహా ఉద్యమం తలెత్తకుండా చేసేందుకు రాయలసీమలో సంస్థ ల ఏర్పాటులో ప్రాధాన్యత ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నది. నిత్య కరువులతో తల్లడిల్లుతున్న సీమ గొంతు తడిపేందుకు పెండింగ్లో ఉన్న గాలేరు – నగరి, హంద్రీనీవా, తెలుగుగంగ, రాజోలి, వెలిగొండ, జిల్లాలో గండికోట, వామికొండ, సర్వరాయసాగర్, పైడిపాలెం, చిత్రావతి, మైలవరం, బ్రహ్మం సాగర్, ఎస్. ఆర్ 1.2 బుగ్గవంక ప్రాజక్టులు పూర్తి చేసి పంటకాల్వల నిర్మాణం చేపట్టి ప్రతి ఎకరాకు సాగునీరు, ప్రతి గ్రామానికి త్రాగునీరు అందించేందుకు నిదులు, నికర జలాలు కేటాయించాలని దశలవారిగా ఉద్యమిస్తున్నది. జిల్లాలో విస్తారంగా లభ్యమయ్యే ఖనిజనిక్షేపాలు ఆధారంగా పరిశ్రమలు ఏర్పాటు చేస్తే వంద సంవత్సరాలకు సరిపడు ముడిసరుకు అందుబాటులో ఉన్నదని నివేధికలు స్పష్టం చేస్తున్నాయి. ప్రత్యక్షంగా 25వేల మందికి, పరోక్షంగా 1లక్ష మందికి ఉ ద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించే కడప ఉక్కుఫ్యాక్టరీ స్థాపన పాలక ప్రభుత్వాల ఎన్నికల హామీలుగా మిగిలాయి తప్ప ఆచరణలో నిర్మాణం జరగడం లేదు. జిల్లా వ్యాప్తంగా ఏపిఐఐసి పేరుతో సేకరించిన భూముల్లో పరిశ్రమలు ఏర్పాటు చేసి స్థానికంగా నిరుద్యోగ యువతకు ఉపాది అవకాశాలు కల్పించిన దాఖలాలు కన్పించడం లేదు. జిల్లాలో చెప్పుకోదగ్గ పరిశ్రమలు ఏర్పాటు చేయకపోగా గతంలో బాగానడిచిన చెన్నూరు చెక్కర ఫ్యాక్టరీ, ప్రొద్దుటూరు పాలకేంద్రం, పేపర్ మిల్ సహకార రంగాలను ప్రభుత్వాలు వుద్దేశపూర్వకంగానే మూతవేయించాయి. నూతన సరళీకరణ ఆర్థిక విధానాల వల్ల ప్రవేటురంగంలో ఉన్న స్పిన్నింగ్ మిల్లులు, కెమికల్ ఫ్యాక్టరీలు, ఆయిల్ మిల్లులు అనేకం మూతపడ్డాయి పారిశ్రామిక అభివృద్ధికి నిధులు కేటాయించాలని డిమాండ్ చేస్తున్నది.కడప – బెంగుళూరు రైల్వే మార్గం పనులు, కడప నగర సుందరీకరణ, బుగ్గవంక బ్యూటిఫికేషన్ పనులు అర్థాంతరంగా ఆగిపోయాయి. గండికోట, బ్రహ్మం సాగర్, సిద్దవటం, ఒంటిమిట్ట టూరిజం కారిడార్ పనులు అమలుకు నోచుకోవడం లేదు. రిమ్స్ దగ్గర ఐటి పార్క్, మైలవరం వద్ద అపెరల్ పార్క్ ఊసే లేదు. జెయంజె వద్ద మహిళా డైరీ అటకెక్కించబడింది. యూనివర్సిటీ అభివృద్ధికి, సి.పి బ్రౌన్ లైబ్రరీకి నిధుల కేటాయింపులో తీవ్రంగా నిర్లక్ష్యం చేశారు. రిమ్స్ సూపర్ స్పెషాలిటీ వైద్యం అందుబాటులో లేదు. జిల్లాలో రోడ్లన్నీ ధ్వంసమై రాక, పోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. కడప– తిరుపతి హైవే పనులు, కృష్ణపట్నం ఓబులవారిపల్లె మధ్య రైల్వే కనెక్టివిటీ ఊసే లేదు.ప్రజా సమస్యలు పరిష్కారమే ఏకైక ఎజెండాగా, సమగ్ర అభివృద్ధికై సమస్యల పోరాటాలకు సమాయత్తం చేసేందుకు సిపిఐ శతవాసికోత్సవ సభలు ఘనంగా నిర్వహించాలని వారు పార్టీ శ్రేణులకు పులుపులు వచ్చారు.

## ఖోఖోలో రాయలసీమ కాలేజ్ విద్యార్థుల విజయదుందుభి

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: యోగివేమన విశ్వవిద్యాలయంలో మంగళవారం జరిగిన ఇంటర్ కాలేజియేట్ ఖోఖో క్రీడా పోటీలో పురుషులు మరియు మహిళల జట్లు విజేతలుగా రాయలసీమ కాలేజ్ నిలిచింది. ఈ సందర్భంగా ఖోఖో జట్టును కాలేజ్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.రవిశంకర్, భాహ్య పోటీల నిర్వహణాధికారి డాక్టర్ పి.నరసింహా రెడ్డి మరియు అధ్యాపక బృందం అభినందించారు. అలాగే రాయలసీమ కాలేజ్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్‌కు చెందిన 7గురు విద్యార్థులు తిరుపూరు తమిళనాడులో 27వ తేది నుంచి నిర్వహించబడుతున్న సౌత్ జోన్ ఇంటర్ యూనివర్సిటీ పోటీలకు ఎంపిక అయ్యారని తెలిపారు. ఇటీవలే కబడ్డీ పోటీలో కూడ పురుషులు మరియు మహిళల జట్లు విజయం సాధించాయి.

## డిసిసి కార్యాలయంలో క్రిస్మస్ వేడుకలు

విశాలాంధ్ర-రాయచోటి రూరల్: జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో డిసిసి అధ్యక్షుడు గాజుల భాస్కర్ ఆధ్వర్యంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ శ్రేణులు బుధవారం క్రిస్మస్ వేడుకలను కేక్ కట్ చేసి ఒకరికొకరు తినిపించుకొని సంతోషంగా సంయుక్తంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా రాయచోటి కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు షేక్ బాబా సర్దార్ మాట్లాడుతూ ఏసుక్రీస్తు సర్వ మానవాళికి సమాధానం కల్పించేందుకు ప్రభువైన ఏసుక్రీస్తు ఈ లోకంలో అవతరించారని అన్నారు. ప్రభువైన యేసుక్రీస్తు ఈ లోకానికి రక్షకుడిగా అవతరించారని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన రాయచోటి నియోజక వర్గం క్రైస్తవ సోదర సోదరీ మణులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్య క్రమంలో జిల్లా సేవాదళ్ అధ్యక్షుడు షేక్ అమీర్, మహమ్మద్ అలీ, అష్రాఫ్, ఫయాజ్ , సమీర్, చాంద్ బాషా, టి వెంకటచలం, రామ్మూర్తి పాల్గొన్నారు.

## యాదవ్ ఎంప్లాయిస్ సొసైటీ క్యాలెండర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర-రాయచోటి రూరల్: అన్నమయ్య జిల్లా రాయచోటి వీరభద్ర స్వామి దేవాలయం లో యాదవ్ ఎంప్లాయిస్ సొసైటీ క్యాలెండర్ ను ఘనంగా ఆవిష్కరణ ఈరోజు ఉదయం 10 గంటలకు యాదవ పెద్దలువై . రెడ్డయ్య యాదవ్.మాజీ జెడ్పీటీసి డి ఇ సుబ్బయ్య యాదవ్,ఏపీ యన్ జి వో రాష్ట్ర ఉపాధ్యక్షులు వై.ప్రసాద్ యాదవ్, బిసి మహిళా జిల్లా అధ్యక్షురాలు పద్మ యాదవ్,యాదవ్ ఎంప్లాయిస్ సొసైటీ జిల్లా అధ్యక్షులు నాగేంద్ర యాదవ్ ఉద్యోగులు,సీనియర్ ఉపాధ్యాయులు ఆధ్వర్యంలో ఆవిష్కరించడం జరిగినది. ఈరోజు వివిధ డిపార్మెంట్ల నుండి ఉద్యోగులు, సచివాలయ ఉద్యోగులు, యాదవ సంఘం నాయకులు, ఈ కార్యక్రమం లో హాజరు కావడం జరిగినది.ఈ సందర్భంగా యాదవ పెద్దలు మాట్లాడుతూ యాదవులు ఐకమత్యంగా ఉంటూ అన్ని రంగాలలో కూడా విజయం సాధించాలని ఆకాంచించారు . ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి శ్రీ కుమార యాదవ్ గారు, సంక రవి గారు, రామంజి నేయులు, తిరుమల నాథ్.ఆర్ టీ సి , నాగేంద్ర ప్రసాద్,ఏ.రామచంద్ర , రామ చంద్ర, సంక రామయ్య, గుంజు కృష్ణయ్య, భాస్కర్ ,బాల గుర్రప్ప, రమేష్, రమణ మున్సిపాలిటీ ఆఫీస్,పి.శివయ్య హెల్త్ డిపార్టెంట్, విచారణ రిపోర్టర్ శివయ్య, అఖిల భారతీయ యాదవ మహాసభ అధ్యక్షులుబీడి శ్రీనివాసులు యాదవ్, జనార్దన్, జానం రవీంద్ర యాదవ్, రెడ్డప్ప యాదవ్ టిడిపి ఇంచార్జ్ సంబేపల్లి, మహేష్ యాదవ్ రమణ యాదవ్,బుక్ స్టాల్ తదితరులు పాల్గొన్నారు.

## ఆధునిక వైద్యానికి కేరాఫ్

# 'సి.యస్.ఐ క్యాంబెల్ హాస్పిటల్'

కార్పొరేట్ వైద్య సదుపాయాలు- 340 పడకలతో అత్యాధునిక వైద్య సదుపాయాలు
24 గంటలు అందుబాటులో వైద్య సేవలు - ఆరోగ్యశ్రీ,ఈ.హెచ్.ఎస్ సేవలు కలవు

**మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ జి.ఏ.అగస్టిన్ రాజ్**

విశాలాంధ్ర – జమ్మలమడుగు : రాయలసీమ లోనే ప్రథమంగా 120 సంవత్సరాలకు పై బడి నుండి ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందిస్తున్న ఘనత మన సీ.ఎస్.ఐ క్యాంబెల్ హాస్పిటల్ కె దక్కుతుందని జమ్మలమడుగు సిఎస్ఐ హాస్పిటల్ మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ జి.ఏ.అగస్టిన్ రాజ్ పేర్కొన్నారు. విశాలాంధ్రతో ఆయన మాట్లాడుతూ హైదరాబాద్, బెంగళూరు, కర్నూలు, తిరుపతి, కడప తదితర పట్టణాలకు వైద్యం కోసం ప్రజలు వెళ్ళనవసరం లేకుండా జమ్మలమడుగు పట్టణం లోని మెరుగైన వైద్య సేవలు అత్యాధునిక పరికరాలతో అందిస్తున్నామని తెలిపారు. జమ్మలమడుగు పరిసర ప్రాంత ప్రజలకు కార్పొరేట్ స్థాయి వసతులతో అనుభవం కలిగిన స్పెషలిస్ట్ వైద్యులచే తమ వైద్యశాలను నడుపుతున్నామన్నారు. తమ హాస్పిటల్ లో పనిచేసే సిబ్బంది రోగులకు ఇంట్లో మనుషుల్లాగా సేవలు చేస్తారని ఆయన కొనియాడారు. అంతేకాకుండా సీఎస్ఐ క్యాంబెల్ హాస్పిటల్ లో ఆరోగ్యశ్రీ, ఈ.హెచ్.ఎస్ సేవలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు.ఆరోగ్యశ్రీ, ఈ.హెచ్.ఎస్ సేవలు తమ హాస్పిటల్ లో ఉండడం వల్ల ఎంతో మంది పేద,మధ్య తరగతి ప్రయోజనం పొందుతున్నారని తెలిపారు. వైద్య రంగంలో తనతో పాటు తమ వైద్య బృందానికి సుదీర్ఘ అనుభవం ఉందన్నారు. తద్వారా రోగులను పరీక్షించి తగిన సలహాలు, సూచనలు ఇస్తున్నామన్నారు. సిఎస్ఐ క్యాంబెల్ హాస్పిటల్ 340 పడకలతో రోగులకు అత్యాధునిక వైద్య సేవలను అందిస్తున్నామన్నారు. తమ హాస్పిటల్ నందు ఎమర్జెన్సీ, ఐసీయూ, అత్యధిక ఆపరేషన్ థియేటర్, సిటీ స్కాన్, అత్యాధునిక ల్యాబ్ సదుపాయాలు ఉన్నాయన్నారు. అలాగే హాస్పిటల్ నందు డాక్టర్.రవీంద్ర కంటి వైద్య నిపుణులు అందుబాటులో ఉన్నారని తెలిపారు. కంటి శుక్లము, నీటి కాసులు, కంటి నీరు ఉబ్బడం, శుక్లాం ముదిరిన వారికి అత్యధిక ఆపరేషన్లు చేయబడును అని అన్నారు. డాక్టర్ బి. ప్రత్యూష చెవి, ముక్కు గొంతు వ్యాధి నిపుణులు చెవి రంధ్రము, చీము కారడం, చెముడు, ముక్కులో కండరం పెరగడం, ముక్కు దూలం వంకరగా ఉండుట, గొంతు గడ్డలు,ముక్కు,చెవిలో చిక్కుకున్న వాటిని తీసివేయడం జరుగుతుందన్నారు. డాక్టర్ సందీప్, డాక్టర్ పవన్ కుమార్ జనరల్ సర్జన్లు తమ హాస్పిటల్ లో అందుబాటులో ఉన్నారని తెలిపారు. ఎండోస్కోపీ, ల్యాపరోస్కోపీ లో వారికి నైపుణ్యం ఉందన్నారు. డాక్టర్. మొహిసిన్ కమల్ ఎముకలు మరియు కీళ్ల వ్యాధి నిపుణులు, డాక్టర్.జయసత్య కాన్పులు మరియు స్త్రీ వ్యాధి నిపుణులు, డాక్టర్.షేక్ మొ చిన్నపిల్లల వైద్య నిపుణులు, డాక్టర్ అబూబకర్ సిద్దిక్ పల్మనాలజిస్ట్ నిపుణులు, డాక్టర్ మనోజ్ కుమార్ డెంటల్ తమ హాస్పిటల్ లో అందుబాటులో ఉన్నారని ఆయన తెలిపారు. 24 గంటలు రోగులకు డాక్టర్లు అందుబాటులో ఉంటారని అన్నారు. ప్రమాదాలు,విషద్రవాలు తాగినప్పుడు, పాము, తేలు కాటు వంటి అత్యవసర సేవలు అన్నివేళలా చూస్తామని డాక్టర్.అగస్టిన్ రాజ్ తెలిపారు.

## కళాకారుడి హత్య కేసును నీరు కారుస్తున్న పోలీసులు

విశాలాంధ్ర- రాయచోటి రూరల్: గాలివీడు మండలం బోడి రెడ్డి గారి పల్లె వద్ద ఈనెల 23 న జరిగిన మల్లెల వెంకటరమణ(25) హత్య కేసును విచారిస్తున్న లక్కిరెడ్డిపల్లి సిఐ కొండారెడ్డి కేసును నీరు కార్చే ప్రయత్నంలో ఉన్నాడని విచారణ బాధ్యతల నుండి అతనిని తప్పించాలని ప్రజాస్వామ్య హక్కుల పరిరక్షణ సంస్థ ( ఓ పి డి ఆర్ ) రాష్ట్ర సహాయ కార్యదర్శి టి ఈశ్వర్ నేతృత్వంలో ఏర్పడిన నిజ నిర్ధారణ కమిటీ డిమాండ్ చేసింది. కళాకారుడి హత్య సంఘటనపై బుధవారం ఉదయం నుండి టి. ఈశ్వర్ నేతృత్వంలో ఏర్పడిన నిజనిర్ధారణ కమిటీ సభ్యులు రజక సంఘం అధ్యక్షులు టీ.రమేష్ ప్రధాన కార్యదర్శి వి.శ్రీనివాసులు ఏపీ వడ్డెర విద్యావంతులు వేదిక రాష్ట్ర కన్వీనర్ చంద్రశేఖర్ జిల్లా కార్యదర్శి మారుతి శంకర్, విద్యావంతులు వేదిక నాయకులు జీవానందం, కోటకొండ రవిశంకర్, భోగేశ్వర్, బండల శీను, శ్రీరాములు, ఎరుకుల సంఘం జిల్లా అధ్యక్షులు రెడ్డయ్య తదితరులు గాలివీడు మండలం బోడ్ రెడ్డి గారి పల్లె ప్రాంతాన్ని సందర్శించి స్థానికులను ప్రత్యక్ష సాక్షులను పోలీసులను విచారించిన అనంతరం కమిటీ సభ్యులు రాయచోటి లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. హత్య జరిగిన రోజు నుండి ఈ కేసు ను సరైనపద్ధతిలో విచారణ చేయకుండా నిర్లక్ష్యం చేస్తున్నట్లు, ఇప్పటివరకు కేసులో జరిగిన లోపాలను డీఎస్పీ కృష్ణమోహన్కు వివరించినట్లు వారు విలేకరులు తెలియజేశారు. ఈ సందర్భంగా ఓ పి డి ఆర్ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఈశ్వర్ మాట్లాడుతూ మల్లెల వెంకట రమణను హత్య చేయడానికి రమణారెడ్డి తో పాటు మరో ఇద్దరు పాల్గొన్నట్లుగా అక్కడ ఉన్న ఆధారాల ను బట్టి స్పష్టం అవుతుందని ఆయన అన్నారు. మృతుడి సోదరు దుమల్లెల ఆంజ నేయులు జరిగిన సంఘటన గురిం చి వివరిస్తు న్నప్పటికీ లక్కిరెడ్డి పల్లి సిఐ కొండారెడ్డి అతని మాటలు ఏ మాత్రం పట్టించు కోకుండా ఆంజనే యులు సెల్ ఫోను కూడా లాక్కొని లక్కిరెడ్డిపల్లి సిఐ రూంలో అతన్ని కూర్చో కంప్లైంట్ పేపర్ పై మాత్రమే వారు ఆరోపించారు. రమణారెడ్డి తో పాటు అతని కుమారులు శివారెడ్డి (30), రామాంజుల రెడ్డి (25) కూడా నేరంలో పాల్గొన్నట్లు హతుడి సోదరుడు చెబుతున్నప్పటికీ సిఐ మాత్రం రమణారెడ్డి పేరును మాత్రమే ఎఫ్ఐఆర్లో చేర్చడం కేసును బలహీనపరచడమే అవుతుందన్నారు. నేరం జరిగి మూడు రోజులు అవుతున్నా నేర స్థలంలో రక్తపు మరకలతో వివిధ సైజులలో ఉన్న నాలుగు రాళ్లను సీజ్ చేయడంలో నిర్లక్ష్యం చేశారని నేరస్తులపై నేరం రుజువు కావడానికి నేర స్థలంలో రక్తపు మరకలతో ఉన్న నాలుగు రాళ్లు ప్రధాన భూమిక పోషిస్తాయని అలాంటి ఆధారాలను పోలీసు ప్రొసీడింగ్స్ ప్రకారం సీజ్ చేయకపోవడం ఎందుకో సిఐ గారే చెప్పాలని ఆయన అన్నారు. మొదటి నుంచి కూడా సిఐ కొండారెడ్డి బాధితులను బెదిరిస్తూ విచారణలో నిర్లక్ష్యం వహిస్తూ వస్తున్నందున న్యాయం జరిగే అవకాశం లేదని ఈ కేసు విచారణ సవ్యంగా జరుగుతుందనే నమ్మకం బాధితులకు లేదని ఆయన అన్నారు. ఈ పరిస్థితులలో సిఐ కొండారెడ్డిని విచారణ బాధ్యతలు నుండి తప్పించి మరొక నిజాయితీ అధికారిని విచారణ కోసం నియమించాలని వారు డిమాండ్ చేశారు.

## ..విగ్రహావిష్కరణ

(మొదటి పేజీ తరువాయి) జయంతి ని పురస్కరించుకొని విగ్రహాన్ని ఆవిష్కరిం చడం జరిగింది. ఈ విగ్రహావిష్కరానికి ముఖ్య అతిథులు గా ప్రభుత్వ విప్, జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆదినారాయ ణరెడ్డి, బిజెపి జిల్లా అధ్యక్షులు వంగల శశిభూషణ్ రెడ్డి లు విగ్రహావిష్కరణ చేశారు. బుధవారం ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశ ప్రధానిగా విశేష సేవలు అందించిన బీజేపీ నేత అటల్ బీహార్ వాజ్పేయి మార్గాన్ని ముఖ్యంగా కూటమినేతలు అనుసరిం చాల్సిన విజయాన్ని గుర్తించాలని పిలుపునిచ్చా రు. వాజ్‌పేయి ఆలోచన విధానాన్ని తెలియజేయాలన్న ఉద్దేశ్యంతో కడప నగరం నడిబొడ్డున ఆయన విగ్రహాన్ని ఏర్పాటు చేయడానికి అభినందనీయ మన్నారు. 13 మార్లు లోక్‌సభ, రెండుమార్లు రాజ్యసభ సభ్యునిగా విశేష సేవలు అందించిన వాజ్‌పేయి ప్రపంచానికే ఆదర్శవంతు నిగా నిలిచార న్నారు. సాధారణంగా రాజకీయ నాయకులకు భారతరత్న అవార్డు ఇవ్వడం అరుదని, అలాంటి ఘనతను సాధిం చిన వ్యక్తిగా వాజ్‌పేయి చరిత్రలో నిలిచిపోతార న్నారు. కేంద్రం, రాష్ట్రంలో ఎన్‌డీఏ కూటమి ప్రభుత్వం అధికారంలో ఉన్న తరుణంలో వాజ్‌పేయి విధానాలు, మోదీ ఆదర్శా లు, చంద్రబాబు ఆలోచ నలతో ముందుకు సాగాలన్నారు. దేశం బాగుపడాలంటే వాజ్‌పేయి, మోదీ లాంటి వారి విధానాలను అనుసరిం చాల్సిన అవసరముందన్నారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం జిల్లా అధ్యక్షు లు బొమ్మన విజయ్, నాయ కులు బాలకృష్ణయాదవ్, లక్ష్మీనారా యణ రెడ్డి, బీరం విద్యాసంస్థలు అధినేత బీరం సుబ్బారెడ్డి, బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆలయాల అభివృద్ధికి కృషి

విశాలాంధ్ర-రామసముద్రం : ఆలయాల అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని మదనపల్లె నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ యువ నాయకుడు జునైద్ అక్బర్ తెలిపారు బుధవారం రామసముద్రం మండలంలోని అరికెల పంచాయితీ గౌని వారి పల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన గంగమ్మ విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమంలో పాల్గొన్నాడు గ్రామస్తులు ఆయనకు ఘన స్వాగతం పలికారు ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి మొక్కులు తీర్చుకున్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని అన్ని ఆలయాల అభివృద్ధికి కృషి చేస్తామని చెప్పారు కార్యక్రమంలో రామకృష్ణారెడ్డి హనుమంత్ రెడ్డి మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రేమ కరుణ సేవకు ప్రతీక క్రిస్మస్ పండుగ

విశాలాంధ్ర-గాలివీడు: ప్రేమ కరుణ సేవకు ప్రతీక క్రిస్మస్ పండుగ అని క్రైస్తవ మత పెద్దలు పేర్కొన్నారు. బుధవారం పట్టణంలోని కర్మెల్ ప్రార్థన మందిరంలో క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీస్తు తాను నమ్మిన వారి కోసం బలిదానాలకు సైతం వెనుకాడని గొప్ప వ్యక్తి అని కొనియాడారు.ప్రతి ఒక్కరూ శాంతి మార్గాన్ని అనుసరించి,ప్రేమ తత్వాన్ని అలవర్చుకోవాలని సూచించారు. ఈర్ష ద్వేషాలను పూర్తిగా పక్కన పెట్టాలని పాపాలకు దూరంగా ఉండాలని క్రీస్తు సూచించిన మార్గాలను అనుసరించాలని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో రత్నం,జయన్న,విశ్వాసులు పాల్గొన్నారు.

## క్రిస్మస్ వేడుకల్లో భూపేష్ రెడ్డి

విశాలాంధ్ర - జమ్మలమడుగు : జమ్మలమడుగు మండలం దానవులపాడు గ్రామంలో క్రిస్మస్ పండుగ సందర్భంగా కేక్ కటింగ్ కార్యక్రమంలో జమ్మలమడుగు తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ భూపేష్ సుబ్బరామిరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్వమానవాళికి శాంతి సందేశాన్నిచ్చిన యుగకర్త ఏసుక్రీస్తు జన్మదినం ప్రపంచానికి పండుగ దినం అని తెలిపారు. క్రిస్మస్ పర్వదినం సందర్భంగా క్రైస్తవ సోదర సోదరీమణులకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో క్రైస్తవ సోదరులు, ఎన్డీఏ కూటమి నాయకులు పాల్గొన్నారు.

## వాడ వాడలా ఘనంగా క్రిస్మస్ వేడుకలు

విశాలాంధ్ర - జమ్మలమడుగు: క్రిస్మస్ పర్వదినం సందర్భంగా జమ్మలమడుగు మండలంలోని అన్ని చర్చిలలో బుధవారం క్రైస్తవులు వేడుకలు ఘనంగా నిర్వహించారు. జమ్మలమడుగు పట్టణంలోని టౌన్ చర్చి నందు క్రైస్తవులు అత్యంత భక్తిశ్రద్ధలతో క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. అందులో భాగంగా ఉదయం 6 గంటలకు ఆరాధన ప్రార్థనతో టిసిసి సంఘం ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించినట్లు సంఘం సెక్రెటరీ బి.రాజు, ట్రెజరర్ ఎం.శాంతయ్య, సంఘ పెద్దలు సుందరమ్మ తెలిపారు. టిసిసి పాస్టర్ నతనీయులు క్రైస్తవ వాక్య సందేశం అందించారు ప్రతి ఒక్కరూ ఏసు మార్గంలో నడవాలని ఆయన తెలిపారు. క్రిస్మస్ సందర్భంగా పట్టణంలోని అనాథలకు, అభాగ్యులకు భోజనం మరియు దుస్తులను పంపిణీ చేసినట్లు టిసిసి సంఘం పెద్దలు తెలిపారు. ఈ కార్యక్రమంలో క్రైస్తవ సోదరులు, సోదరీమణులు పాల్గొన్నారు.

# క్రీస్తు బోధనలు మానవాళికి మార్గదర్శం

### ఎమ్మెల్యే మహమ్మద్ షాజహాన్ బాషా

విశాలాంధ్ర-మదనపల్లె: ఏసుక్రీస్తు బోధనలు అనుసరణీయమని, ఆయన జన్మదినం సర్వ సృష్టికి పర్వదినమని ఎమ్మెల్యే షాజహాన్ బాషా అన్నారు. క్రిస్మస్ పండుగను పురస్కరించుకొని స్థానిక జెసిఎం చర్చ్, ఆరోగ్యవరంలోని చర్చ్, చిత్తూరు బస్టాండ్ లోని చర్చిలలో జరిగిన ప్రత్యేక ప్రార్థనలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ క్రైస్తవ సోదర, సోదరీమణులందరికీ ఆయన క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. జీసస్ పుట్టినరోజును ప్రపంచవ్యాప్తంగా క్రైస్తవ సోదరులు క్రిస్మస్ పండుగ జరుపుకుంటారని ఆయన తెలిపారు. ఆయన జీవితం అందరికీ ఆదర్శప్రాయమని, తన బోధనల ద్వారా మానవాళికి సన్మార్గం వైపు నడిపించేలా ఏసుక్రీస్తు మార్గ నిర్దేశం చేశారని ఆయన పేర్కొన్నారు. నిస్సహాయులపై కరుణ, సాటివారిపై ప్రేమ, క్షమ, సహనం, దాతృత్వం, త్యాగం ఇవన్నీ తన జీవితం ద్వారా మానవాళికి ఏసుక్రీస్తు అందించిన మహోన్నత సందేశాలని ఆయన అన్నారు. ఎల్లప్పుడూ ఆ కరుణామయుని ఆశీస్సులు, దీవెనలు, ప్రజలపై ఉండాలని ఎమ్మెల్యే షాజహాన్ భాష ఆకాంక్షించారు. విశ్వశాంతి కోసం అందరం పునరంకితం కావాలని ఆయన పిలుపునిచ్చారు. క్రీస్తు జననం సర్వమానవాళికి మహోదయమని, రక్షణ వరమని కూడా ఆయన పేర్కొన్నారు. క్రిస్మస్ పండుగ ను ప్రతి ఒక్కరూ సంతోషాలతో జరుపుకోవాలని, ఈ పర్వం విశ్వ మానవాళి జీవితాలలో సుఖసంతోషాలను అష్టైశ్వర్యాలను, శాంతిని, ప్రగతిని తీసుకొని రావాలని ఆయన దైవాన్ని ప్రార్థించారు.

## ఘనంగా క్రిస్మస్ వేడుకలు

విశాలాంధ్ర-సిద్దవటం:బాకరాపేట, సిద్దవటం, ఎస్ రాజంపేట, వెలుగు పల్లి, మోదిన్, సాహెబ్ పల్లి, నిర్మలగిరి కాలనీ మరికొన్ని గ్రామాల్లో క్రిస్మస్ వేడుకలు ఘనంగా బుధవారం ఘనంగా జరిగాయి. కడప చెన్నై జాతీయ రహదారి నిర్మలగిరి కాలనీ వద్ద వెలసిన చర్చిలో కిస్మిస్ పండుగ సందర్భంగా ఫాదర్, నెల్ సన్ ప్రత్యేక ప్రార్థనలు చేసి క్రీస్తు యొక్క ఉప సందేశాలు తెలియజేశారు సంఘమిత్ర, ఫౌండేషన్ అధ్యక్షులు, ఫి రా జిద్దిన్ మాట్లాడుతూ చర్చి చుట్టూ కాంపౌండ్ నిర్మాణానికి,50 వేలు,రూ, అభివృద్ధి కొరకు అందిస్తామని తెలియజేశారు క్రైస్తవ మహిళలకు 300 చీరలు పంపిణీ చేశారు. అనంతరం ఆయనకు చర్చి ఫాదర్ ఘనంగా శాలువతో సత్కరించారు వచ్చిన క్రైస్తవ సోదరులకు అన్నప్రసాదాలు ఏర్పాటు చేశారు ఈ కార్యక్ర మంలో,న్యాయవాది, ఇమ్మానియేల్, మేము సైతం నిర్వాహకులు అయ్యవారయ్య, అక్కి శెట్టి వెంకటరత్నం క్రైస్తవ సోదరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

### దేశక్షేమాన్ని కాంక్షించిన స్వాప్నికుడు వాజ్ పేయి

విశాలాంధ్ర-రైల్వేకోడూరు: అనుక్షణం భారతదేశ క్షేమాన్ని కాంక్షించిన స్వాప్నికుడు అటల్ బిహారీ వాజపేయి అని బిజెపి సీనియర్ నాయకులు విటి చంగల్ రెడ్డి,ఊటుకూరు చలపతి, బత్తల సుబ్రమణ్యం కొనియాడారు.వాజ్ పేయి శత జయంతి సందర్భంగా బుధవారం ఉదయం బిజెపి నాయకులు వాక్కర్ల సుబ్బారావు అధ్వర్యంలో వాజ్ పేయి చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వాజ్ పేయి 25 డిసెంబర్ 1924 లో మహారాష్ట్ర లోని గ్వాలియర్ లో కృష్ణదేవి, కృష్ణ బిహారి వాజ్ పేయి దంపతులకు జన్మించారన్నారు. రాజకీయ జీవితంలో ఎన్నో అవరోధాలను అధిగమిస్తూ రాజనీతికి నిలువుటద్దంలా నిలిచారన్నారు.సామాన్య మధ్య తరగతి స్థాయి నుంచి ప్రధాన మంత్రి స్థాయికి ఎదిగారన్నారు. ఉన్నత విలువలతో ఎదిగార న్నారు.ఆయన రాజనీతిజ్ఞత జాతికి ప్రగతి బాట వేశారని కొనియాడారు. సుపరిపాలనకు నిజమైన భాష్యం చెప్పిన పాలనా దక్షడని కొనియాడారు.కర్తవ్య నిర్వహణలో భాధ్యత మాటలతో కట్టి పడేసేందన్నారు.ఈ కార్యక్రమంలో వెంకటరమణ, శంకర్ రాజు తదితరులు పాల్గొని నివాళులు అర్పించారు.

## పోరుబాట పోస్టర్ విడుదల

విశాలాంధ్ర - జమ్మలమడుగు: కరెంటు చార్జీలు బాదుడుపై వైయస్సార్సీపీ పోరుబాట పోస్టర్ ను విడుదల చేసినట్లు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పొన్నపురెడ్డి గిరిధర్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం జమ్మలమడుగు పట్టణంలోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో వైసీపీ పార్టీ నాయకులు మరియు కార్యకర్తలతో కలిసి పోరుబాట పోస్టర్ విడుదల కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గిరిధర్ రెడ్డి మాట్లాడుతూ వైయస్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు విద్యుత్ చార్జీలపై పోరుబాట కార్యక్రమం జమ్మలమడుగు లో నిర్వహిస్తున్నామన్నారు. ఎన్నికల సందర్భంగా కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే కరెంటు చార్జీలు తగ్గిస్తామని చెప్పి, అధికారంలోకి వచ్చి ఆరు నెలలు గడవక ముందే కరెంటు చార్జీలను పెంచడం విడ్డూరంగా ఉందన్నారు. ఆరు నెలలకే రాష్ట్ర ప్రభుత్వం 15000 కోట్లు అధిక చార్జీలు పెంచి ప్రజలపై భారం మోపుతున్నాయన్నారు. దీనికి నిరసనగా ఈనెల 27వ తేదీన ఉదయం 10 గంటలకు జమ్మలమడుగు పట్టణంలోని సాయిరాం థియేటర్ దగ్గర నుండి ర్యాలీగా జమ్మలమడుగు పట్టణంలోని విద్యుత్ కేంద్రం వద్దకు చేరుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ పొన్నపురెడ్డి రామసుబ్బారెడ్డి పాల్గొంటారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు పోరెడ్డి మహేశ్వర్ రెడ్డి, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ ముల్లా జానీ, కన్వీనర్లు ధన్వాడ మహేశ్వర్ రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, కౌన్సిలర్ పోచిరెడ్డి, నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అబ్బురపరిచే సాహసం హేమంత్‌కే సాధ్యం

### ఎమ్మెల్యే షాజహాన్ బాషాచే ప్రశంస పత్రం, మెడల్, మూమెంటో అందజేత

విశాలాంధ్ర-మదనపల్లె: తాత మురళి మెడికల్స్ మురళి, తల్లిదండ్రుల డిఎం. అభినయ్ కాంత్ బి.నిరూప ప్రోత్సాహం, కరాటే మాస్టర్ శిక్షణతో 6 సంవత్సరాల అతి చిన్న వయసులో డిఏ.హేమంత్ కరాటేలో బ్లాక్ బెల్ట్ సాధించి పలు సాహసాలు చేసి వన్ సైడ్ డాన్ ఎక్సర్ సైజ్ ను ఒక నిమిషంలోనే 100 కు పైగా చేసి రికార్డు క్రైవసం చేసుకోవడం ప్రశంసనీయం అని ఎమ్మెల్యే షాజహాన్ బాషా కొనియాడారు. తమిళనాడు రాష్ట్రం చెన్నై నుంచి ప్రతిష్ఠాత్మకమైన కలం బుక్ ఆఫ్ రికార్డ్స్ అధికారిక ధ్రువీకరణ పత్రాన్ని అందుకున్న సందర్భంగా బుధవారం ఎమ్మెల్యే షాజహాన్ బాషా చేతులమీదుగా ప్రశంస పత్రం, మెడల్, మూమెంటో అందజేయడం జరిగింది.

## ఘనంగా క్రిస్మస్ వేడుకలు

**విశాలాంధ్ర- గుర్రంకొండ :** ఇందిరమ్మ కాలనీలో ఉన్న పీటర్ రాక్ చర్చ్ క్రిస్మస్ క్రిస్మస్ పండుగను క్రైస్తవులు ఘనంగా జరుపుకొన్నారు చర్చి పాస్టర్ జాన్ బాబు మాట్లాడుతూ ప్రపంచంలో ఘనంగా జరుపుకునే పండుగ క్రిస్మస్ పండుగని తెలియపరిచారు ఏసుప్రభు దయ ప్రేమ కరుణ ప్రజలందరూ కలిగి ఉండాలని వారిని ప్రభు ఆశీర్వదిస్తాడని తెలియపరచాలి ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో క్రైస్తవులు పాల్గొన్నారు

## పెన్షనర్ల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలి

### ప్రభుత్వ పెన్షనర్స్ అసోసియేషన్ డిమాండ్

**విశాలాంధ్ర-పీలేరు:** స్థానిక జెడ్పీ ఉన్నత పాఠశాల (మెయిన్) ఆవరణలో బుధవారం ఉదయం పింఛనుదారుల దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రభుత్వ పెన్షనర్స్ అసోసియేషన్, పీలేరు శాఖ ఆధ్వర్యంలో సమావేశం జరిగింది. పింఛనుదారులు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలపై వక్తలు మాట్లాడారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆడిటర్ గౌతమ్ మాట్లాడుతూ పింఛనుదారులందరూ తమ ఆదాయపు పన్ను రిటర్నులను వెంటనే దాఖలు చేయాలని కోరారు. ఇన్కమ్ టాక్స్ రిటర్న్ గురించి వివరించారు.ప్రభుత్వ పింఛనుదారుల సంఘం పీలేరు శాఖ అధ్యక్షుడు వి. చంద్రారెడ్డి మాట్లాడుతూ పింఛనుదారుల ఆర్థిక స్థిరత్వానికి ఈ బకాయిలు కీలకం కాబట్టి, పెండింగ్‌లో ఉన్న పిఆర్‌సి, డిఎ బకాయిలను ప్రభుత్వం వెంటనే ప్రకటించాలని డిమాండ్ చేశారు.మానవతా చైర్మన్ వంగిమల్ల రామచంద్ర, సీనియర్ ఉపాధ్యాయ సంఘం నాయకుడు జి.రాధాకృష్ణ (జీఆర్‌కే) మాట్లాడుతూ పెన్షనర్లు ఎదుర్కొంటున్న ఆర్థిక ఇబ్బందులను పరిష్కరించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని వారు కోరారు. పదవీ విరమణ చేసిన ప్రభుత్వ ఉద్యోగులకు ఎంప్లాయీ హెల్త్ స్కీమ్ పూర్తి స్థాయిలో అమలు చేయాలని, మెరుగైన వైద్య సదుపాయాలు కల్పించి ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.అదనంగా, పింఛనుదారులందరూ తమ పెన్షన్‌లను కొనసాగించడానికి జనవరి 1 మరియు ఫిబ్రవరి 28 మధ్య వారి జీవిత ధృవీకరణ పత్రాలను సమర్పించాలని గుర్తు చేశారు.పింఛనుదారులకు సహాయ సహకారాలు అందిస్తున్న, ఆడిటర్ గౌతమ్‌ను, మరియు 80 సంవత్సరాల దాటిన పించన్ దారులను పూలమాలలతో సత్కరించి, శాలువాతో ఘనంగా సన్మానం చేశారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ పెన్షనర్స్ అసోసియేషన్ కార్యదర్శి జి.యర్రమరాజు, గౌరవాధ్యక్షుడు సి.నరసింహారెడ్డి, కోశాధికారి పి.కృష్ణయ్య, సభ్యులు బి.సీతా రామయ్య, బి.ఆంజనేయులు, పి.రాజశేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.

## రెండు బైకులు ఢీ-ముగ్గురికి గాయాలు

**విశాలాంధ్ర-కలసపాడు:** మండలంలోని సింగరాయపల్లె గ్రామ సమీపంలోని సత్రం వద్ద బుధవారం రాత్రి రెండు బైకులు డీ కొనడంతోఒకరికి తీవ్ర గాయాలు మరో ఇద్దరికీ స్వల్ప గాయాలు అయినట్లు స్థానికులు తెలిపారు. వివరాల్లోకి వెళితే సింగరాయపల్లి గ్రామానికి చెందిన గుడిమే రాజీ గుడిమె కిరణ్ ఓసూరి మార్క్ కలసపాడు నుండి సొంత గ్రామానికి వెళుతుండగా రెడ్డి పల్లె ఫారెస్ట్ లో వాచర్ గా పనిచేస్తున్న మహబూబ్ బాషా హెూండా చైన్ బైక్ నెంబర్ 8329 ఎక్సెల్ బైకులు డికొనడంతో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. 108 ద్వారా పోరుమామిళ్ల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. సంఘటన స్థలానికి పోలీసు సిబ్బంది చేసుకున్నారు పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## సమతా రాజ్య స్థాపనకు భారత రాజ్యాంగం కావాలి: ప్రజాసంఘాలు పిలుపు

**విశాలాంధ్ర- పీలేరు :** ప్రజాసంఘ నాయకులు పల్లం సురేంద్ర అధ్యక్షతన స్థానిక అంబేడ్కర్ విగ్రహం ముందు మనుస్మృతి నశించాలి రాజ్యాంగం వర్ధిల్లాలి అంటూ నినాదాలు చేస్తూ మనుస్మృతి గ్రంథ ప్రతులను దహనం చేశారు ఈ సందర్భంగా మాలమహానాడు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తుమ్మల ధరణ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ పీలేరు మండల అధ్యక్షులు దుబ్బా శ్రీకాంత్, లు సంయుక్తంగా మాట్లాడుతూ 1927 డిసెంబర్ 25న డాక్టర్ బి.ఆర్. అంబేడ్కర్ మహారాష్ట్రలోని మహద్ పట్టణం చౌదారు చెరువు మంచినీళ్ల పోరాటం సందర్భంగా మనుస్మృతి గ్రంథాన్ని దహనం చేశారు నేటికీ సరిగ్గా 98సంవత్సరాలు మనుస్మృతిపై నేడు అనేక సైద్ధాంతిక సంఘర్షణలు సాగుతున్నాయి. ప్రాచీన భారత రాజ్యాంగం మనుధర్మ శాస్త్రం అనే వాదనలు సాగుతున్నాయి. ఈ మానసిక చట్టాలు నేటికి ప్రజల జీవితాలను ప్రభావితం చేస్తున్నాయి మనుస్మృతి అక్షరం కాదు మనుషుల మెదళ్లలో నిర్మితమై ఉన్న మనుధర్మం మనుధర్మం అంటే ఆధిపత్య ధర్మం, అణిచివేసే ధర్మం,ప్రజలకు సర్వహక్కులు లేకుండా చేసే అధర్మశాస్త్రం. కులపరమైన హెచ్చుతగ్గులకు అదే మూలం నిచ్చెనమెట్ల కులవ్యవస్థను నేటికీ పెంచి పోషిస్తూ సుస్థిరం చేయడమే కాదు కొనసాగిస్తున్నది అదే నేడు ఈ దేశ సామాజిక వ్యవస్థను నడిపిస్తున్నది దేశానికి స్వాతంత్రం వచ్చిన తర్వాత భారతదేశానికి ప్రత్యేక రాజ్యాంగం ఏర్పడటం ద్వారా అంటరానితనాన్ని పూర్తిగా నిషేధించడంతో అట్టడుగు తరగతుల జీవితాల్లో వెలుగులు నింపాయన్నారు. మతోన్మాదుల చేతుల్లో పాలన, మహనీయులను కించపరుస్తున్న తీరు చూస్తే మనుస్మృతికి, రాజ్యాంగానికి మధ్య జరుగుతున్న అంతర్యుద్ధమిది ఇందులో కుల,మతాలతో సంబంధం లేని భారతీయులుగా ఒక్కటిగా నిలబడి రాజ్యాంగాన్ని రక్షించుకోవాలి రాజ్యాంగం లేకపోతే సామాజిక న్యాయమనేదే లేదు ప్రజాస్వామ్యానికి చోటే ఉండదు.అందుకే అంబేద్కర్ మనుస్మృతిని దహనం చేసిన ఈరోజున రాజ్యాం గాన్ని రక్షించుకుంటామని ప్రతిఒక్కరూ ప్రతినబూనాలని అదే నేడు దేశ ప్రజలందరి కర్తవ్యం కావాలని పిలుపునిచ్చారు కార్యక్రమంలో భారతీయ అంబేడ్కర్ సేన పీలేరు మండల అధ్యక్షులు ఎర్రబల్లి మల్లికార్జున, రాష్ట్ర పంచాయతీ కార్మికుల సంఘం అధ్యక్షులు ధనాసి వెంకట్రామయ్య,%చీూఖ×% రాష్ట్ర ఉపాధ్యక్షులు మద్దెల అమృత్ తేజ, జిల్లా అధ్యక్షులు చీకటి పల్లి సాయి సంపత్, జాతీయ అంబేడ్కర్ సేవా సంఘం రాష్ట్ర లీగల్ అడ్వైజర్ గుండ్లూరు సదా శివ, జిల్లా మహిళా అధ్యక్షురాలు గుండ్లూరు రాజేశ్వరి, శ్రీనివాసులు, మషాల్లాహ్ ఆటో యూనియన్ అధ్యక్షులు సయ్యద్ చాన్ బాషా, ఉపాధ్యక్షులు షేక్ మహబూబ్ బాషా, మేము సైతం సమాజం కోసం వ్యవస్థాపక అధ్యక్షులు షేక్ షాహిన్ షా, మాలమహానాడు మండల ప్రధాన కార్యదర్శి దప్పేపల్లి ఆనంద్, కార్యదర్శి మద్దెల బాల గంగాధర్, కార్యవర్గ సభ్యులు తుమ్మల రవిచంద్ర, గోగుడు చింత రాజేంద్ర బాబు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా క్రిస్మస్ వేడుకలు

**విశాలాంధ్ర-సుండుపల్లి:** మండల కేంద్రంలోని బేతనియ ప్రార్థన మందిరంలో దైవ సేవకుడు డేవిడ్ రెడ్డి దైవ భోధను లోక రక్షకుడు ఏసుప్రభు గురించి వివరించారు విశ్వ మానవాళికి తన ప్రేమను పంచడానికి, పాపులను రక్షించడానికి ఈ లోకానికి యేసుక్రీస్తు వచ్చాడని, ప్రేమ తత్వంతో వెలుగులు పంచిన కరుణామయుడు, ప్రేమ మూర్తి ఏసుక్రీస్తుని,తన బోధనలతో మానవాళిని సన్మార్గంలో నడిపిన దయామయుడు ఏసుక్రీస్తు అనికొనియా డారు. ప్రార్థన అనంతరం క్రిస్మస్ కేకు కట్ చేసి పిల్లలకు పెద్దలకు పంచి పెట్టారు పాటు మండల వ్యాప్తంగా ఉన్న ప్రార్థనా మంది రాలలో క్రిస్మస్ వేడుకలను ఘనంగా జరుపు కున్నారు తిమ్మసముద్రం, పేదినేని కాలువ, ముడుంపాడు గ్రామం పించ నందు బెరాక ప్రార్థన మందిరంలో క్రిస్మస్ వేడుకలు సంబరంగా జరిగాయి. పాస్టర్ నిరంజన్ మాట్లాడుతు విశ్వ మానవాళికి తన ప్రేమను పంచడానికి, పాపులను రక్షించడానికి ఈ లోకానికి యేసుక్రీస్తు వచ్చాడని, ప్రేమ తత్వంతో వెలుగులు పంచిన కరుణామయుడు,ప్రేమ మూర్తి ఏసుక్రీస్తుని,తన బోధనలతో మానవాళిని సన్మార్గంలో నడిపిన దయామయుడు ఏసుక్రీస్తు అనికొనియాడారు. ప్రార్థన అనంతరం క్రిస్మస్ కేకు కట్ చేసి పిల్లలకు పెద్దలకు పంచి పెట్టారు. ఈ ప్రార్థనలో పెద్ద సంఖ్యలో భక్తులు ప్రజలు పాల్గొన్నారు.

## ఘనంగా వాజ్ పేయి జయంతి వేడుకలు

**విశాలాంధ్ర-ఒంటిమిట్ట:** భారత మాజీ ప్రధాని స్వర్గీయ అటల్ బిహారీ వాజ్ వేయి జన్మదిన వేడుకలు ఒంటిమిట్టలో బిజెపి కార్యాలయంలో బుధవారం ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా వాజ్‌పేయి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు వాజ్ పేయి దేశానికి చేసిన సేవలను పలువురు వ్యక్తులు ఈ కార్యక్రమంలో ఒంటిమిట్ట మండల బిజెపి అధ్యక్షుడు బాలరాజుశివరాజు ఒంటిమిట్ట చెరువు నీటి సంఘం చైర్మన్ పాటూరు గంగిరెడ్డి బిజెపి నాయకులు వేణుగోపాల్ రాజు భాను ప్రకాష్ రాజు ప్రతాప్ రెడ్డి కొండయ్య తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా క్రిస్మస్ వేడుకలు

విశాలాంధ్ర- కడప : స్థానిక ప్రకృతి నగర్ లోని కేశవరెడ్డి పాఠశాల లో క్రీస్తు జన్మదినం సందర్భంగా క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు . ఈ సందర్భంగా పాఠశాల ఫౌండర్ ఛైర్మెన్ కేశవ రెడ్డి అందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఏజిమ్ శ్రీదేవీ క్రిస్మస్ పండుగ గొప్పదనాన్ని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ చిన్ని కృష్ణ, డీన్ ద్వారకానాథ్ రెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## దివంగత నేత వీరారెడ్డికి ఘన నివాళులు

విశాలాంధ్ర -బద్వేలు: దివంగత మంత్రి బిజ వేముల వీరారెడ్డి 24వ వర్ధంతిని పురస్కరించుకొని బుధవారం వీరారెడ్డి ఘాట్ వద్ద బద్వేల్ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు జి వి సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నివాళు లు అర్పించారు. ఈ కార్యక్రమంలో వెంకటేశ్వర రెడ్డి విజ య వేముల శివారెడ్డి పాలకొండ వేణుగోపాల్ రెడ్డి జయ రామిరెడ్డి రామ్మోహన్ రెడ్డి చరణ్ సూర్య గణేష్ నరసింహ చెన్నంపల్లి బోవిల్ల వారి పల్లి గ్రామాలకు చెందిన తెలుగుదేశం పార్టీ అభిమానులు పాల్గొన్నారు.

# పొంచి ఉన్న ప్రమాదం

విశాలాంధ్ర- రామాపురం: మండలంలోని కసి రెడ్డి గారి పల్లి పంచాయతీ కొత్త రోడ్డు నారాయణపురంలో వాటర్ స్కీం కోసం ఏర్పాటు చేసిన ట్రాన్స్ఫార్మర్ వద్ద కరెంటు వైర్లు కింద చేతికి అందే ఎత్తులో ఉండడంతో గ్రామస్తులు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. అటువైపుగా పశువులు వెళ్లిన పిల్లలు వెళ్లిన ఊహించరానే ప్రమాదం జరిగేఅవకాశం ఉందని గ్రామస్తులు చెబుతున్నారు. వర్షం వచ్చిందంటే ఎలాంటి ప్రమాదం జరుగుతుందో ఎలాంటి విషయం వినవలసి వస్తుందోనని వారు ఆందోళన చెందుతున్నారు. సంబంధితఅధికారులు స్పందించి తక్షణం ట్రాన్సారం కరెంట్ వైర్లు పైన ఉండే విధంగా ఏర్పాటు చేయాలని గ్రామస్తులు కోరుకుంటున్నారు.



# నగరిగుట్ట ప్రజల దాహార్తిని తీరుస్తాం

## పులివెందుల టిడిపి ఇన్చార్జ్ బీటెక్ రవి

విశాలాంధ్ర - పులివెందుల: పులివెందుల పట్టణం నగరిగుట్ట వార్డులో బుధవారం పులివెందుల టిడిపి ఇన్ బీటెక్ రవి నీటి బోరును ప్రారంభించడం జరిగింది. ఆయన విలేకరులతో మాట్లాడుతూ పులివెం దుల ఎమ్మెల్యే వైఎస్ జగన్మోహన్ రెడ్డి మన ప్రాంతానికి ముఖ్యమంత్రి అయ్యి కూడా పులివెందుల పట్టణంలో చాలా వీధులలో నీటి సమస్య ఏర్పడిందని, పాలకవర్గం వీరిది అయి కూడా వార్డులలో ఏర్పడ్డ సమస్యల పైన దృష్టి సారించలేకపోయా రు. నీరు సరిగా రాక, వచ్చిన వార్డులో కూడా నీరు కల్తీ ప్రజలకు వెళుతున్నాయి. వార్డుల సంబంధించిన కొంత మంది ప్రజలు నగిరిగుట్ట నాయకులైన నల్లగారు భాస్కర్ రెడ్డి దృష్టికి తేగా భాస్కర్ రెడ్డి ఇక్కడి సమస్యలు నా దృష్టికి నీటి సమస్యను తీసుకురాగా సత్వరమే నేను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పులివెందుల పురపాలక అధికారుల ను సమన్వయపరిచి ఎక్కడెక్కడ నీటి కొరత ఉన్నదో అక్కడ బోర్లు వేయించి ప్రజలు దాహార్తిని తీరుస్తున్నామన్నారు. ప్రజల సమస్యలను తీర్చేందుకు ఈ కూటమి ప్రభుత్వము సిద్ధంగా ఉందన్నారు. గతంలో వైయస్ జగన్ పులివెందులలో పాడాను ఏర్పాటుచేసి నిధులు కొంతమేర దుర్వినియోగం కొంతమేర సమకూర్చకపోవడంతో పులివెందుల పట్టణంలో ఎక్కడి సమస్యలు అక్కడే నిలిచిపోయాన్నారు. వైయస్ కుటుంబం చేతగాక నిరాశతో అడ్డదారిన పొందిన అధికారంతో జల్సాలు చేసుకుంటున్నారు అన్నారు. నేను మా కూటమి ప్రభుత్వ నాయకులు ఎక్కడెక్కడ ఏ సమస్యలు ఉన్నా సత్వరమే స్పందిస్తామని ప్రజలకు అందుబాటులో ఉంటామని బీటెక్ రవి అన్నారు. అలాగే వార్డులో ఉన్న మహిళలు చాలామంది బీటెక్ రవిని కలిసి తమ పిల్లలకు ఉద్యోగాలు ఇప్పించాలని, బ్రతుకుతెరువు చూపించాలని ఆయనకు విన్నవించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఏ రాముడు , బీటెక్ రవి సోదరుడు రాయలసీమ నీటి సంఘం అధ్యక్షులు జోగిరెడ్డి,పులివెందుల పట్టణ మాజీ అధ్యక్షులు మద్దూరు వెంకటరామిరెడ్డి, రాష్ట్ర తెలుగు యువత అధ్యక్షులు నల్లగారి భాస్కర్ రెడ్డి, రాష్ట్రటిడిపి మైనారిటీ అధ్యక్షులు మహబూబ్ బాషా, ఖాసిం వలి,మేకల విజయభాస్కర్ రెడ్డి, ఫర్టిలైజర్ గంగాధర్ రెడ్డి పలువురు మున్సిపల్ అధికారులు కూడా పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల గొంతుక విశాలాంధ్ర దినపత్రిక

విశాలాంధ్ర-గాలివీడు: ప్రజా సమస్యల గొంతుక విశాలాంధ్ర దినపత్రిక అని ఎస్సై రామకృష్ణ పేర్కొన్నారు. మంగళవారం స్థానిక పోలీస్ స్టేషన్లో విశాలాంధ్ర 2025 క్యాలెండర్ ను ఆయన ఆవిష్కరించారు. ఈసందర్భం గా వారు మాట్లాడుతూ ప్రజల సాధక బాధకాలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి వారి సమస్యల పరిష్కారం కోసం చిత్తశు ద్ధితో శక్తివంచన లేకుండా శ్రమిస్తున్న విశాలాంధ్ర దినపత్రిక సేవలను కొనియాడారు.పత్రికలు వాస్త వాలను ప్రతిభించేలా ఖచ్చితత్వంతో కూడిన కథనాలను ప్రచురిస్తూ ప్రజల మన్నలను చూరగొన్నాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక పాత్రికేయుడు రమేష్,పోలీస్ సిబ్బంది,చేనేత నాయకు లు వీర భాస్కర్, పాల్గొన్నారు.

# అశేష జనవాహిని మధ్య వీరారెడ్డికి ఘన నివాళి

విశాలాంధ్ర -బద్వేల్: దివంగత మంత్రి బిజీవేముల వీరారెడ్డి 24 వ వర్ధంతి ని పురస్కరించుకొని బుధవా రం వీరారెడ్డి ఘాట్ వద్ద దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి, తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసుల రెడ్డి,మాజీ ఎమ్మెల్యే విజయమ్మ, నియోజకవర్గ బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి బొజ్జ రోశన్న, నియోజకవర్గ సమన్వయకర్త రితీష్ రెడ్డి, లీల కైవల్య రెడ్డి,జమ్మలమడుగు తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త భూపేష్ రెడ్డి,ప్రముఖ నేత్ర వైద్యులు రవికుమార్ రెడ్డి, లతో పాటు పలువురు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు వీరారెడ్డి ఘాటు వద్ద పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ర్యాలీగా వెళ్లి పట్టణంలోని నాలుగు రోడ్ల కూడలిలో నీ వీరారెడ్డి కాంస్య విగ్రహానికి పూలమాలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా దేవాదాయ శాఖమంత్రి ఆనం రామ నారాయణరెడ్డి మాట్లాడుతూ కడప జిల్లా రాజకీయాన్ని తన కనుసైగల్లో నియంత్రించిన అపర చాణిక్యుడు వీరారెడ్డి అని ఆయన రాజకీయ రంగ ప్రవేశం సమితి ఎన్నికల్లో పోటీ చేసి న తర్వాత ఆరుసార్లు బద్వేల్ ఎమ్మెల్యేగా, మూడుసార్లు మంత్రిగా పనిచేసి రాష్ట్ర రాజకీయాల్లో తనదైన ముద్ర వేసుకొని రాష్ట్ర రాజకీయాల్లో చక్రం తిప్పిన బద్వేల్ వీర రెడ్డి గాపేరు పొందారున్నారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన పలు సాంస్కృతి కార్యక్రమాలను ప్రజలు తిలకించారు. హైదరాబాద్ కు చెందిన మెడ్ విజ్ కంటి, దంత, షుగర్ వైద్య శిబిరం ఏర్పాటు చేయడంతో ప్రజలు తండోప తండాలుగా వచ్చివైద్య చికిత్సలు పొంది అవసరమైన వారికి మందులు కూడా అందజేశారు.అలాగే భారీ ఎత్తున బి వి ఎస్ ఆర్ కళాశాల ప్రాంగణంలో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి జయరాం రెడ్డి, ముని రెడ్డి, ,బద్వేల్ పట్టణ అధ్యక్షుడు వెంగల్ రెడ్డి, , జీవీ సుబ్బారెడ్డి జహంగీర్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి బొమ్మనసుబ్బరాయుడు, మిత్తి కాయలరమణ, వర్దిరెడ్డి ప్రసాద్ రెడ్డి రామ్మోహన్ రెడ్డి పసుపులేటి శ్రీనివాసులు శంకర్ రెడ్డి బసవి శ్రీనివాసులు గంగిరెడ్డిఅన్ని మండలాల తెలుగు దేశం పార్టీ నాయకులు ,కార్యకర్తలు, వీరారెడ్డి అభిమానులు భారీ ఎత్తున పాల్గొన్నారు.

# రైతు నల్ల చట్టాలను రద్దు చేయాలి

విశాలాంధ్ర- రాయచోటి: అన్నమయ్య జిల్లా రాయచోటి నియోజకవర్గ సిపిఐ కార్యాలయంలో ఏపీ రైతు సంఘం నిర్వహించిన సమావేశం భాస్కర్ రెడ్డి అధ్యక్షతన జరిగాయి. ఈ సందర్భంగా ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రంగారెడ్డి మాట్లాడుతూ దేశ వ్యక్తుల రైతు నల్ల చట్టాలను రద్దు చేయాలని జరిగే ఉద్యమాలలో రైతులు పాల్గొనాలని ఈ సభ ఉద్దేశ్యమని పేర్కొన్నారు. రైతులందరూ ఏపీ రైతు సంఘంలో సభ్యత్వం చేరి సంఘాన్ని బలోపేతం చేయాలని, రైతు నల్ల చట్టాలను రద్దు చేయాలి కోరారు. రైతు రుణాలన్నీ మాఫీ చేసి ప్రభుత్వాలే భరించాలని, ప్రతి పంటకు గిట్టుబాటు ధర కల్పించాలని ప్రతి మండలాలలో రైతు సంఘాలు బలపరుచుకొని ఆంద్రీనీవా నుంచి వెలుగళ్లు ప్రాజెక్టుకు నీరు నింపాలని, పెద్ద కాలువలు పిల్ల కాలువలు పూర్తి చేసి అన్నమయ్య జిల్లాలో ఉన్న సమస్యలను కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుని రైతులను ఆత్మహత్యల నుంచి కాపాడే బాధ్యత ప్రభుత్వం పైన ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ కార్యదర్శి పిఎల్ నరసింహులు, ఏరియా కార్యదర్శి సిద్ధిగల శ్రీనివాసులు, ఎండపల్లి బాలకృష్ణారెడ్డి, భాస్కర్ రెడ్డి, లక్ష్మి రెడ్డి, రామచంద్రారెడ్డి, నాగార్జున రాజు, కిషోర్ కుమార్ రాజు, రెడ్డయ్య, శివారెడ్డి, రమణ, రైతులు పాల్గొన్నారు.

# శాంతి సంతోషాలకు ప్రతీక క్రిస్మస్ పండుగ

విశాలాంధ్ర-రైల్వేకోడూరు: క్రీస్తు జన నం ప్రపంచ మానవాళికి శుభకరం ప్రేమ, శాంతి, సంతోషాలకు ప్రతీక క్రిస్మస్ పండుగ అని కడప కుడ డెవలప్మెంట్ అధారిటీ ఛైర్మెన్ తెలుగు దేశంపార్టీ నియోజకవర్గ ఇన్చార్జి ముక్కారూపానందరెడ్డి సతీమణి తెలుగు మహిళా నాయకురాలు ముక్కా వరలక్ష్మి పేర్కొన్నారు. బుధవారం క్రిస్మస్ పండుగ సంధర్భంగా కోడూరు టౌన్ లోని సౌత్ ఆంధ్రా లూథరన్ చర్చితో పాటు నియోజకవర్గంలోని ఓబులవారి పల్లి, రైల్వేకోడూరు, పుల్లంపేట, పెనగలూరు, చిట్వేల్ మండలాలలోని చర్చీలకు వెళ్లి ప్రార్దనల్లో పాల్గొని అందరికీ హృదయపూర్వక శుభాకాం క్షలు తెలిపారు. ముక్కా వరలక్ష్మి వెంట కారుమంచి సంయుక్త, కంచిరాజు రామరాజు, తిమ్మిశెట్టిపల్లి మణి (కొడిమణి),చమర్తి సుదర్శన్ రాజు, యర్రతోట ఆంజనేయులు క్రిస్మస్ వేడుకలలో పాల్గొన్నారు.